teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 343 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 26 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## భద్రాచలం సీతారాముల కల్యాణం పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో టికెట్లు

సోమవారం నుంచి విడుదల చేయనున్నట్లు వెల్లడించిన అధికారులు

.. వివరాలు 2లో




# లోక్‌సభపై కాంగ్రెస్ కసరత్తు



### వరుస సమీక్షల్లో సీఎం రేవంత్
### ఇంకా తొమ్మిదిమందిని ప్రకటించాలి
### ఉత్కంఠతగా ఆశాశహ అభ్యర్థులు
### రేవంత్ రెడ్డిపైనే ఆశలు పెట్టుకున్న నేతలు

తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఇంకా అభ్యర్థులు ఖరారుకాని లోక్‌సభ స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు ముమ్మరం చేసింది. 17 ఎంపీ నియోజకవర్గాలకు గాను ఇప్పటికే రెండు విడతల్లో 9 మంది అభ్యర్థుల్ని ప్రకటించింది. మరో ఎనిమిది నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఆయా నియోజకవర్గాల నాయకుల్లో ఏకాభిప్రాయం తెచ్చేందుకు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మిగతా ముఖ్యనేతలు ప్రయత్నిస్తున్నారు. భువనగిరి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,

మిగతా 2 లో







## పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

### హైద్రాబాద్ పార్లమెంట్ స్థానం బరిలో గడ్డం శ్రీనివాస్ యాదవ్
### ప్రకటించిన భారాసా అధినేత కేసీఆర్

హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికలపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఫోకస్ పెంచింది. హైద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను బరిలోకి దింపనుంది

మిగతా 2 లో

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై రేవంత్ రెడ్డికి ఫిర్యాదు

### నిర్బంధించి బంధువు పేరుపై అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు..?
### రూ.50 లక్షలు ఇవ్వాలంటూ కుటుంబ సభ్యులను బెదిరించారని ఆరోపణలు
### తీవ్ర ఆరోపణలు చేస్తూ సీఎంకు వ్యాపారి శరణ్ చౌదరి పిర్యాదు



హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి శరణ్ చౌదరి ముఖ్యమంత్రి

మిగతా 2 లో



## వేములవాడ రాజన్న ఆలయంలో భారీగా భక్తుల రద్దీ

దర్శనానికి 3గంటలు పడటంతో ఇబ్బందులు ఎదుర్కొన్న భక్తులు

.. వివరాలు 2లో


## జోగినిపల్లి సంతోష్‌పై కేసు నమోదు

### చీటింగ్, ఫోర్జరీ సంబంధిత విషయంలో నవయుగ ఫిర్యాదు ఆధారంగా కేసు

తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పై కేసు నమోదైంది. ఓ భూ వ్యవహారానికి సంబంధించి సంతోష్ కుమార్ పై చీటింగ్, ఫోర్జరీ కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో హైదరాబాద్ పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. నవయుగ ఇంజినీరింగ్ కంపనీ లిమిటెడ్ ఫిర్యాదు ఆధారంగా



మిగతా 2 లో



## రైతు రుణమాఫీ చేయకపోతే ఛలో సెక్రటేరియేట్

### రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభం
### కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్‌రావు

రైతులు వ్యవసాయ అవసరాల కోసం తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల పంట రుణాలను మాఫీ చేయాలని కోరారు మాజీ మంత్రి హరీశ్‌రావు

తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్) : తెలంగాణ భవన్‌లో మాజీ నీటిపారుదల శాఖ మంత్రి విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలకు వెళ్లి రుణాలు చెల్లించాలంటూ పలు బ్యాంకులు రైతులను వేధించడం ప్రారంభించాయని అన్నారు. సంగారెడ్డి జిల్లా రేగోడ్‌కు చెందిన

మిగతా 2 లో

## రాష్ట్ర ప్రజలందరికీ జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులు

అందజేయనున్నట్లు ప్రకటించిన ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు



.. వివరాలు 2లో

## రేవంత్ ప్రభుత్వానికి “ఈటెల” సవాల్

ఒకేసారి 2లక్షల రుణమాఫీ చేస్తే రాజకీయం నుండి తప్పుకుంటా



.. వివరాలు 2లో

# రైతు రుణమాఫీ చేయకపోతే ఛలో సెక్రటేరియేట్

మొదటి పేజీ తరువాయి

ఏపీజీవీబీ సిబ్బంది తమకు రాజకీయాలతో సంబంధం లేదని, డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ రైతులతో వాగ్వాదానికి దిగిన వీడియోను మొబైల్‌లో ప్రదర్శించారు హరీష్. ఈ బ్యాంకు ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఎన్నుకున్నందుకు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2 లక్షల పంట రుణాల మాఫీ ఫైలుపై డిసెంబర్ 9న సంతకం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, రైతులు ఎక్కువ రుణాలు తీసుకోవద్దని, వాటిని తిరిగి చెల్లిస్తానని హరీశ్ రావు చెప్పారు. రేవంత్ రెడ్డి రెండు రోజులు ముందు ప్రమాణం చేసి ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా కూడా విడుదల చేయలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన నాలుగు హామీలను అమలు చేయలేదు. రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం ఏర్పడి రైతులను మోసం చేశాడని అన్నారు. బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, అన్ని స్థాయిల నాయకులు మంగళవారం నుంచి రైతుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించి బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి వివరాలు పంపాలని ఆదేశించారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ ఒక్క విడత రైతు బంధును మిస్ చేయలేదు. రైతుబంధు కింద రూ.75,000 కోట్లు విడుదల చేశారు. మిషన్ కాకతీయతో భూగర్భ జలాలు పెరిగేలా చూశారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ రైతులను పట్టించుకోవడం లేదు. విపక్ష నేతలను ఇబ్బంది పెట్టేందుకు ఈడీ బృందాలను పంపాలని భాజపా ఆసక్తిగా ఉంది కానీ తెలంగాణలో దెబ్బతిన్న పంటల లెక్కింపునకు కేంద్ర బృందాన్ని పంపలేదు అని హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో సాగునీటి కొరత, అకాల వర్షాలు, వడగళ్ల వానల కారణంగా జరిగిన పంట నష్టాన్ని లెక్కించేందుకు ప్రభుత్వం రెవెన్యూ, వ్యవసాయ అధికారులను గ్రామాలకు తరలించాలన్నారు. 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతుబంధు విడుదలను నిలిపివేసినట్లు ఈసీకి ఫిర్యాదు చేయబోమని మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీ ఇస్తున్నామని హరీశ్ రావు తెలిపారు. ఎకరాకు రూ. 25,000 పరిహారంగా క్వింటాల్‌కు రూ. 500, వరి పంటకు రూ. 500, రైతు బంధు ఆర్థిక సహాయం విడుదల చేయడంలో విఫలమైతే బిఆర్ఎస్ త్వరలో వేలాది మంది రైతులతో చలో సెక్రటేరియట్‌కి పిలుపునిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

# వేములవాడ రాజన్న ఆలయంలో భారీగా భక్తుల రద్దీ


రాజన్నసిరిసిల్ల, మార్చి 25 (తీన్మార్ న్యూస్): రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం సందర్భంగా భారీగా భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారికి కోడె మొక్కులు చెల్లిస్తున్న భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతుండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం హెూలీ పండుగ సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెరిగిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆదివారం రాజన్న ఆలయానకిఇ భక్తులు అధిక సంఖ్యంలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతం అంతా కోలాహలంగా మరింది. ఆలయ పరిసరాలన్నీ భక్తుల శివనామస్మరణతో మారు మ్రోగాయి. రాజన్న భక్తులు ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు తర మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి రోజు వేములవాడ ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే భక్తులు వేల సంఖ్యలో రాస్తుండటంతో ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎటువంట అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఇవాళ హెూలీ పండుగ సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు చెబుతున్నారు.

# జోగినిపల్లి సంతోష్‌పై కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

ఈ కేసు ఫైల్ అయింది. తమ కంపెనీకి చెందిన భూమిలోకి సంతోష్ కుమార్ అక్రమంగా ప్రవేశించాడని నవయుగ కంపెనీ ఆరోపించింది. బంజారా హిల్స్‌లోని తమ కంపెనీకి చెందిన భూమిలో సంతోష్ కుమార్ కుట్రపూరితంగా ప్రవేశించి, భూమి కాజేయాలని ప్రయత్నించాడని ఆరోపణలు చేసింది. కంపెనీకి చెందిన ఓ ప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, బంజారాహిల్స్‌లోని 1,350 స్క్వేర్ యార్డుల భూమిని 2010లో ఈ కంపెనీ కొనుగోలు చేసింది. అయితే, ఇటీవలే ఆ భూమిలో రెండు గదులను నిర్మించినట్టు తమకు తెలిసిందని ఆ ప్రతినిధి పేర్కొన్నాడు. జీహెచ్ఎంసీలో ఆరా తీయగా తమ కంపెనీకి చెందిన భూమిపై నిర్మించిన ఆ రెండు గదులకు తప్పుడు డోర్ నెంబర్లు వేసి పన్నులు సంతోష్ కుమార్, లింగా శ్రీధర్ రెడ్డి కడుతున్నట్టు తెలిసిందని వివరించాడు. తమ భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన వారు భూమిని లాక్కోవడానికి ఫోర్జరీ చేశారని, నకిలీ పత్రాలు సృష్టించారని ఆ కంపెనీ ప్రతినిధి తన ఫిర్యాదులో ధ్రువీకరించాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సంతోష్ కుమార్, లింగారెడ్డిలపై దర్యాప్తు మొదలు పెట్టారు.

# రాష్ట్ర ప్రజలందరికీ జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులు



తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): పండగ వేళ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రజలందరికీ జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులు అందజేయనున్నట్లు ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ ఆర్టీసీ కళాభవన్ లో ఓ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. స్టేట్ లో ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. ఎమర్జెన్సీలో అవసరమైన ట్రీట్ మెంట్ అందించడానికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు ప్రత్యేక నంబరుతో అందనుందన్నారు. ఆధార్ నంబర్ ఆధారంగా ప్రతి పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ నంబర్ ఇస్తామన్నారు. పేరు నమోదు చేయగానే వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఏ వైద్యుడిని కన్సల్ట్ చేసినా వెంటనే హెల్త్ కండిషన్ తెలుసుకుని చికిత్స పొందే చాన్స్ ఉంటుందన్నారు.

# రేవంత్ ప్రభుత్వానికి "ఈటెల" సవాల్

తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు ఎక్కువైపోతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో మొన్నటి వరకు బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వార్ ఉండేది కానీ ఇప్పుడు బిజెపి, కాంగ్రెస్ గా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి చెందడం, ఆ తర్వాత పెద్ద ఎత్తున నేతలంతా బయటకు వచ్చి కాంగ్రెస్, బిజెపి లలో చేరుతుండడం, అది కాక లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కావడంతో ఆ పార్టీ నేతలంతా సైలెంట్ అయ్యారు. లోక్ సభ పోటీలో కూడా దిగేందుకు ఆలోచిస్తున్నారు. దీంతో బిజెపి నేతలు అధికార పార్టీ ని టార్గెట్ చేస్తూ మరింత దూకుడు పెంచుతున్నారు. ముఖ్యంగా మల్కాజిగిరి బిజెపి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఈటెల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ సర్కార్ కు ఛాలెంజ్ విసిరారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని ఈటల సవాల్ విసిరారు. పెన్షన్లు ఇవ్వడానికే గత ప్రభుత్వం అల్లాడిపోయింది. అప్పుడప్పుడు కొన్ని నెలలు పెన్షన్ కూడా ఇవ్వలేదు. ఇప్పుడు అమలు చేయలేని పథకాలను ప్రకటించి రేవంత్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తోంది అని ఆగ్రహం వ్యక్తం చేసారు.

# లోక్‌సభపై కాంగ్రెస్ కసరత్తు

మొదటి పేజీ తరువాయి



వరంగల్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం నియోజకవర్గాలకు అభ్యర్థుల వేట కొనసాగుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసినప్పటికీ స్థానిక నాయకత్వం నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించిన వారికే ఆదిలాబాద్ టికెట్ ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నియోజకవర్గానికి సుప్రీంకోర్టు న్యాయవాది షహనాజ్‌ను ప్రకటిస్తారని భావించినా ఎటూ తేలలేదని తెలుస్తోంది. హైదరాబాద్, ఆదిలాబాద్ అభ్యర్థుల ఎంపికపై ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారని సమాచారం. భువనగిరి నుంచి చామల కిరణ్‌రెడ్డి అభ్యర్థిత్వంపై కోమటిరెడ్డి సోదరులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని సమాచారం. వరంగల్ టికెట్ కోసం దమ్మాటి సాంబయ్యతో పాటు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన పసునూరి దయాకర్ పోటీ పడుతున్నారు. కరీంనగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆయనకంటే బలమైన అభ్యర్థి కోసం రాష్ట్ర నాయకత్వం అన్వేషిస్తున్నట్లు సమాచారం. నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నప్పటికీ స్థానికంగా అభ్యంతరాలు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని సునీల్‌రెడ్డి పేరును కూడా అక్కడి నుంచి పరిశీలిస్తున్నట్లు సమాచారం. మెదక్ నుంచి నీలం మధు అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఖమ్మం అభ్యర్థి ఎంపికపై రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్ మున్షి నాయకుల అభిప్రాయాలు సేకరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డికి టికెట్ దక్కే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఎనిమిది నియోజకవర్గాలకు సంబంధించి ఇప్పటికే సర్వేలు నిర్వహించిన సునీల్ కనుగోలు బృందం రాష్ట్ర నాయకత్వానికి నివేదిక అందించినట్లుగా తెలుస్తోంది. సర్వేలు, స్థానిక నేతల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈనెల 27న జరిగే కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో తుది నిర్ణయానికి రానున్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు**

రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు గెలవాలనే పట్టుదలతో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆ దిశగా వ్యూహాలకు పదునుపెడుతున్నారు. ఇప్పటికే మల్కాజ్‌గిరి లోక్‌సభ పరిధి నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన ఆదివారం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ నేతలతో భేటీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రజాపాలన సహా గ్యారంటీల అమలును ప్రజలకు చేరవేయాలన్నారు. నేతలంతా సమన్వయంతో పనిచేసి ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలతో పాటు ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలని రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు.

# పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్. ఈ మేరకు సోమవారం కేసీఆర్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేరును ప్రకటించారు.

**బీఆర్ఎస్ పార్టీ తరుపున బరిలో నిలబడునున్న అభ్యర్థులు:**

1. ఖమ్మం-నామా నాగేశ్వరరావు
2. మహబూబాబాద్-మాలోతు కవిత
3. మహబూబ్ నగర్ -మన్నె శ్రీనివాస్ రెడ్డి
4. చేవేళ్ల-కాసాని జ్ఞానేశ్వర్
5. నాగర్ కర్నూల్-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
6. వరంగల్-కడియం కావ్య
7. నిజామాబాద్- బాజిరెడ్డి గోవర్ధన్
8. మెదక్- వెంకట్రామిరెడ్డి
9. నల్గొండ-కంచర్ల కృష్ణారెడ్డి
10. భువనగిరి-క్యామ మల్లేష్
11. సికింద్రాబాద్-పద్మారావు గౌడ్
12. కరీంనగర్-బోయినపల్లి వినోద్ కుమార్
13. పెద్దపల్లి-కొప్పుల ఈశ్వర్
14. ఆదిలాబాద్-ఆత్రం సక్కు
15. జహీరాబాద్-గాలి అనిల్ కుమార్
16. మల్కాజిగిరి-రాగిడి లక్ష్మారెడ్డి
17. హైదరాబాద్-గడ్డం శ్రీనివాస్ యాదవ్


2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9 ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంది. గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని దక్కించుకుంది. తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో కనీసం 12 నుండి 14 ఎంపీ స్థానాలను దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. కానీ, బీఆర్ఎస్ కూడ తెలంగాణలో తమ పట్టును కోల్పోలేదని ఎంపీ ఎన్నికల్లో నిరూపించుకోవాలని భావిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు కొందరు కాంగ్రెస్, బీజేపీలలో చేరారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దయాకర్ రావు తనను అక్రమంగా నిర్బంధించి తన సమీప బంధువు విజయ్ పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజులపాటు తనను అక్రమంగా నిర్బంధించడమే కాకుండా రూ.50 లక్షలు ఇవ్వాలంటూ తన కుటుంబ సభ్యులను బెదిరించారని ఆరోపించారు. దీంతో తన స్నేహితుడు రూ.50 లక్షలు వీరికి అందజేశారని, అనంతరం తనను వదిలిపెట్టారని పేర్కొన్నారు. ఈ ఘటనపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేశానని, అయితే ఏసీపీ ఉమా మహేశ్వర్ రావు తన వద్దకు పోలీసులను పంపి బెదిరించడంతో ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నానని వివరించారు. ఆగస్ట్ 21, 2023న తాను ఆఫీస్‌కు వెళ్తుండగా సివిల్ దుస్తుల్లో కొందరు వ్యక్తులు తనను అడ్డగించి తాము పోలీసులమని చెప్పి సీసీఎస్‌కు తీసుకెళ్లారని వివరించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు, డీసీసీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి కొట్టారని ఫిర్యాదులో ఆయన వివరించారు. పలువురి నుంచి అక్రమంగా నగదు డిపాజిట్లు సేకరించినట్లు తనపై ఏసీపీ ఉమా మహేశ్వరరావు కేసు నమోదు చేస్తానంటూ బెదిరించారని ఈ సందర్భంగా వివరించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని వ్యాపారి శరణ్ చౌదరి కోరారు.

# భద్రాచలం సీతారాముల కల్యాణం పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో టికెట్లు




భద్రాచలం, మార్చి 25 (తీన్మార్ న్యూస్): భద్రాచలం సీతారాముల కల్యాణం, పట్టాభిషేకం వేడుకల్లో నేరుగా పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో టికెట్లను సోమవారం నుంచి విడుదల చేయనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఏప్రిల్ 17న సీతారాముల వారి కల్యాణం, 18న మహా పట్టాభిషేకం వేడుకల్ని [illegible] నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణం, పట్టాభిషేక మహోత్సవాల కోసం మార్చి 25వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉంటాయని ఆలయ అధికారులు ప్రకటించారు. ఈ వేడుకల్లో పాల్గొనాలని భావించే భక్తులు ఆన్‌లైన్‌లో ముందే టికెట్లు బుక్ చేసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు. భద్రాచలం సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ఏప్రిల్ 17న శ్రీరామనవమి సందర్భంగా కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు, ప్రత్యక్షంగా కల్యాణం, పట్టాభిషేక కార్యక్రమాలను వీక్షించేందుకు సెక్టార్ టికెట్లను సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతున్నట్టు ప్రకటించారు. శ్రీరామనవమి రోజు ఉభయ దాతల సేవా టికెట్ రుసుము రూ.7,500గా నిర్ణయించారు. ఈ టిక్కెట్‌పై ఇద్దరికి ప్రవేశం ఉంటుంది. రూ.2500, రూ.2000, రూ.1000, రూ.300, రూ.150 టికెట్లపై ఒక్కరికి ప్రవేశం కల్పిస్తారు. 18వ తేదీన జరిగే పట్టాభిషేక మహోత్సవం సెక్టార్ టికెట్ల ధరను రూ.1500, రూ.500, రూ.100గా నిర్ణయించారు. ఈ సేవల టిక్కెట్లను భద్రాద్రి ఆలయ బ్‌సైట్https://bhadradritemple.telangana.gov.in/fservices/index.php?sid 1 వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని ఈవో రమాదేవి తెలిపారు. స్వామి వారి కల్యాణం రోజున ప్రత్యక్షంగా రాలేని భక్తులు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలతో పూజ చేయించే వెసులుబాటునూ కూడా కల్పించారు. దీని కోసం రూ.5 వేలు, రూ.1116 టికెట్లనూ వెబ్‌సైట్ నుంచి బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా సీతారాముల కల్యాణం సెక్టార్ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు ఏప్రిల్ 1 నుంచి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు రామాలయ కార్యాలయంలో టిక్కెట్లు పొందాల్సి ఉంటుంది. టిక్కెట్ బుక్ చేసుకున్న వారు తానీషా కల్యాణ మండపంలో ఒరిజినల్ ఐడీ కార్డులను చూపించి టికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి నుంచి భద్రాచలం రామాలయం, తానీషా కల్యాణ మండపం, గోదావరి బ్రిడ్జి సెంటర్‌లోని ఆలయ విచారణ కేంద్రం, ఆర్డీవో కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లలో నేరుగా టికెట్లను విక్రయించనున్నారు. ఈ సదుపాయాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పదేళ్లు పాలనలో రైతులకు శాశ్వత పరిష్కారం చూపలేదెందుకు

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్



తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): పదేళ్లు అధికారంలో ఉన్న మీరు కరీంనగర్ రైతులకు శాశ్వత పరిష్కారం ఎందుకు చూపలేకపోయారో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడులు దూకాయని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా చేశారని, కరీంనగర్ జిల్లా రైతులు కాంగ్రెస్ పార్టీ వల్ల అన్యాయం అవుతున్నారని, రైతుల కోసం కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తామని గంగుల కమలాకర్ అన్నారు. ఆయన మాటలకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పందిస్తూ కరీంనగర్ రైతుల కాంగ్రెస్ పార్టీ వల్ల అన్యాయం అవుతున్నారని మాట్లాడుతున్నారని, మేం అధికారంలోకి వచ్చి 3 నెలలు మాత్రమే అవుతుందని, మీరు 10 సంవత్సరాలు అధికారంలోనే ఉన్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఇష్టానుసారం తీసుకున్న అవగాహన లేని నిర్ణయాల వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. రైతుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెడుతుందని తెలిపారు. ఇప్పటికైనా అవగాహన రాజకీయ విమర్శలు చేయడం ఆపేసి, పదేళ్లు మంత్రిగా ఉన్న మీరు జిల్లా రైతుల సమస్యలపై శాశ్వత పరిష్కారం ఎందుకు చూపలేకపోయారో కరీంనగర్ జిల్లా రైతులకు సమాధానం చెప్పాలని బల్మూరి వెంకట్ అన్నారు.

# ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా బాబుమోహన్

## మీడియా సమావేశంలో ప్రకటించిన కేఏ పాల్



తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): ప్రజాశాంతి అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆ పార్టీ తెలంగాణ శాఖ అధ్యక్షుడిగా మాజీ మంత్రి బాబు మోహన్ ను నియమించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లో మీడియా సమావేశంలో ఈ విషయాన్ని కేఏ పాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ ఆఫీసర్ కూనపరెడ్డి హరిప్రసాద్ ప్రజాశాంతి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలోని 17 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతున్నామన్నారు. తమ పార్టీ తరపున తొలి అభ్యర్థిగా వరంగల్ స్థానానికి బాబు మోహన్ ను ఇప్పటికే ప్రకటించామన్నారు. బాబు మోహన్ పార్టీలో చేరిన తర్వాత అనేక మంది నాయకులు ప్రజాశాంతిలో చేరుతామని ముందుకు వస్తున్నారన్నారు. తెలంగాణలో బీజేపీకి ఓటు బ్యాంకు లేదని అందుకే కాంగ్రెస్ లో నలుగురు ఏక్ నాథ్ షిండేలను తయారు చేశారని ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు మరో వ్యక్తి ఏక్ నాథ్ షిండే అయ్యే అవకాశం ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో మంచినీళ్లు ఇవ్వడం లేదని, కరెంట్ కోతలు మొదలయ్యాయని ఆరోపించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## కాటు వేస్తున్న మత్తు మందులు

ఒకప్పుడు పాశ్చాత్య దేశాలకు మాత్రమే పరిమితమైన మాదక ద్రవ్యాల విష సంస్కృతి ఇప్పుడు భారత దేశంలోనూ వేళ్లూనుకుని నలుమూలలకూ విస్తరిస్తోంది. ప్రతి రోజూ దేశంలో ఏదో ఒక మూల ఎవరో ఒకరు మాదకద్రవ్యాలకు బలయ్యారని, భారీ యెత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారని పత్రికల్లో వార్తలు రావడం సర్వసాధారణమైపోయింది. ఉభయ తెలుగు రాష్ట్రాలు వీటికి అతీతం కాదన్న సంగతి తాజాగా వెలుగు చూసిన ఉదంతాలతో తేటతెల్లమైంది. లక్షల కోట్ల విలువైన 25 వేల కిలోల మాదక ద్రవ్యాలు విశాఖ పోర్టుకు దిగుమతి అయ్యాయన్న సంగతి కాక రేపుతోంది. డ్రగ్స్‌కు పుట్టినిల్లుగా పేరుపడిన బ్రెజిల్‌లోని శాంటోస్ పోర్టు నుంచి కాకినాడకు చెందిన ఒక ఆక్వా ఎక్స్‌పోర్టు సంస్థకు ఇవి సరఫరా అవుతున్నట్లు సిబిఐ గుర్తించింది. ఇక హైదరాబాద్ శివార్లలో ఏకంగా మాదకద్రవ్యాల తయారీయే గుట్టుగా సాగిపోతోందన్నది మరింత కలవరం కలిగిస్తున్న విషయం. రసాయనాల తయారీ ముసుగులో మెథపెడ్రోన్ అనే మాదకద్రవ్యాన్ని తయారు చేస్తున్నట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ మత్తు మందును సిగరెట్లు, మాత్రలు, ఇంజెక్షన్ల రూపంలో వినియోగిస్తారు. ఇక్కడనుంచి ఐరోపా దేశాలకు ఈ మత్తు మందును ఎగుమతి చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నా, ఇంటర్‌పోల్ అప్రమత్తం చేసేంత వరకూ మన రక్షక భటులకు, నార్కోటిక్స్ విభాగానికీ తెలియకపోవడం విడ్డూరం. వ్యసనం ఏదైనా.. అలవాటు పడితే వదిలించుకోవడం కష్టం. మాదకద్రవ్యాలుగా వ్యవహరించే ఓపియం, కొకైన్, హెరాయిన్, మార్ఫిన్, ఎల్.ఎస్.డి వంటివి మనిషిని పీల్చి పిప్పి చేసేవరకూ వదలవు. మత్తు మందుల ముఠాలు అత్యధిక జనాభా కలిగిన ఆసియా దేశాలను తమకు స్వర్గధామాలుగా భావిస్తూ ఉంటాయి. ప్రజలకు వీటిని అలవాటు చేస్తే జనసాంద్రత కలిగిన దేశాల్లో తమ మార్కెట్ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతుందన్నది వారి ఆలోచన. కొకైన్, మేథాడోన్, హెరాయిన్ వంటి ఖరీదైన మాదకద్రవ్యాలు ధనిక వర్గాలకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. మధ్యతరగతి ప్రజానీకానికి వీటిని చేరువ చేసేందుకు అడ్డదారిగా గంజాయిని ఉపయోగించడం ఇటీవలి కాలంలో ఎక్కువైంది. పోలీసుల కన్నుగప్పి, అంతరపంటగా గంజాయిని సాగు చేసి, దాన్ని యువతరానికి అలవాటు చేసి, ఆ తర్వాత ఖరీదైన మత్తు మందులకు బానిసలను చేస్తున్నారు. జగిత్యాలలో జరిగింది అదే. హైస్కూలులో చదువుకునే అన్నెం పున్నెం ఎరుగని అమాయక బాలికలకు గంజాయి అలవాటు చేసి, తర్వాత వారిని డ్రగ్స్‌కు బానిసలుగా చేసి, వారితో సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్న తీరు ఘోరం, దారుణాతి దారుణం. కొందరు యువకులు మత్తు మందులకు బానిసలుగా మారడమే కాదు, డ్రగ్స్ విక్రయాన్ని ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో పట్టుబడిన ఓ వ్యక్తి మాదకద్రవ్యాల విక్రయంతో కోట్లు సంపాదించినట్లు వెల్లడి కావడం ఈ కోవకే చెందుతుంది. ఒకప్పుడు రహస్య ప్రదేశాల్లో గుట్టుగా సాగిన మత్తుమందుల విక్రయం ఇప్పుడు విచ్చలవిడిగా బహిరంగంగానే జరుగుతోంది. కిరాణా దుకాణాల్లోనూ గంజాయి చాక్లెట్లు లభ్యమవుతున్నాయంటే పరిస్థితి ఎంత విషమించిందో అర్థం చేసుకోవచ్చు. యువత సిగరెట్లు, మద్యపానంతో మొదలుపెట్టి, క్రమంగా డ్రగ్స్‌కు చేరువవుతోందని, మత్తు మందులు కేంద్ర నాడీవ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా, మెదడు, గుండె పనితీరుపైనా ప్రభావం చూపుతాయని డాక్టర్లు, మానసిక వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పబ్బుల్లోనూ, క్లబ్బుల్లోనూ వినోదం వెతుక్కుంటున్న యువత డ్రగ్స్ వాడకంవల్ల తలెత్తే అనర్థాలను గుర్తించడం లేదు. మత్తు మందులు తమ భవిష్యత్తును చిత్తు చేస్తాయన్న ఇంగితజ్ఞానం వారిలో కొరవడుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ మత్తు మందుల వాడకంలో అగ్రగామిగా ఉంది. రాష్ట్రంలో 29 లక్షల పైచిలుకు జనాభా ఏదో ఒక మత్తు మందుకు అలవాటు పడినట్లు అంచనా. 17 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో కొనసాగుతోంది. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టమన్నారు పెద్దలు. ముక్కుపచ్చలారని బాలబాలికలను సైతం కాటు వేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని కూకటివేళ్లతో సహా పెకలించివేసేందుకు ప్రభుత్వాలు పటుతరమైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. డ్రగ్స్‌ను అరికట్టే విషయంలో రాజకీయాలను, స్వప్రయోజనాలను పక్కనబెట్టి కార్యాచరణకు నడుం బిగించినప్పుడే కార్యసిద్ధి చేకూరుతుంది. తెలంగాణలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరోను బలోపేతం చేసి, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టడం ముదావహం. ప్రభుత్వ పెద్దలూ, పోలీసులు, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఒక్కటై డ్రగ్ విక్రేతల ఆటకట్టించకపోతే మత్తు మందులకు యువత బానిసలై నిర్వీర్యమైపోయే ప్రమాదం ఉంది.

# ఇటుక బట్టీల కలుషితమైన గాలికి అల్లాడుతున్న గ్రామాలు






- అనారోగ్యంతో రకరకాల వ్యాధులతో విలవిలలాడుతున్న ప్రజలు
- దంతనూరు గ్రామంలో విషపు జ్వరాలు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా కాళ్లు చేతులు వాపులు వింత వ్యాధులతో ఆందోళన
- నల్లటి విషపు బూడిది ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి
- భయంకరమైన పొగను పీల్చుతూ రోగాల బారిన గ్రామాలు
- విషపూరిత కాలుష్య కారకాలతో విషపూరిత జ్వరాలు
- నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు
- చట్టాలు ఎన్ని వచ్చినా అక్రమార్కులకు చుట్టాలుగా
- మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులకు ముడుపులు

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 25(తీన్మార్ న్యూస్): అంత మా ఇష్టం...మనల్ని ఎవరు రా ఆపేది అనే తీరుగా అడ్డూ అదుపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా సాగుతుంది ఇటుక బట్టీల వ్యాపారం. ప్రస్తుత రాకెట్ యుగంలో ప్రతి ఒక్కరు రకరకాల డిజైన్‌లతో చక్కటి గృహ నిర్మాణాలు చేస్తున్నారు. అలాంటి నిర్మాణాలకు ఇటుకలు ప్రధాన భూమిక పోషిస్తాయి.దానిని ఆసరాగా చేసుకుని దొడ్డి దారిలో వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని దంతనూరు గ్రామాల్లో ప్రధాన రహదారికి ఇరువైపులా నివాసాలకు అతి దగ్గరలో అనేక ఇటుక బట్టీలు వెలిశాయి.నిబంధనలకు విరుద్ధంగా తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరించుకుంటున్నారు.ఇటుక బట్టి ఏర్పాటు చేయాలంటే పరిశ్రమల శాఖ,మైనింగ్, రెవెన్యూ, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ,రవాణా శాఖ, ఫారెస్ట్ తదితర శాఖల నుంచి అనుమతి తీసుకోవాలి. ఇలాంటి అనుమతులు ఏమి ఎక్కడా కనిపించవు అన్ని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎందుకంటే ఎవరికందాల్సిన ముడుపులు వారికందుతాయి కాబట్టి. స్థానికంగా అందుబాటులో ఉన్న, కలప, మట్టి, వనరులన్నీ ఎంచక్క దర్జాగా ఉపయోగించుకుంటున్నా అడిగే దిక్కు ఉండదు. పర్మిషన్ ఉందా అంటే వ్యాపారులు ఉంది అంటారు.అధికారులు లేదు అంటారు. ఏది ఏమైనా ఇది ఒక చీకటి వ్యాపారంగా ప్రజలు చెప్పుకుంటున్నారు. నల్ల విషపూరిత కలుషితమైన గాలి ఊపిరితిత్తుల మీద పని చేస్తుందని ఊపిరితిత్తులను కాపాడుకోవడానికి కాలుష్యం నుండి దూరంగా ఉండాలని ప్రజా సంఘాలు మేధావులు సైంటిస్టులు నెత్తి నోరు కొట్టుకుంటుంటే ఇవేమి పట్టని వ్యాపారస్తులు జనావాసాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కలుషితమైన గాలిని పిలుచుకోవడం వలన నెలరోజుల పాటు దంతనూరు గ్రామంలో మలేరియా డెంగు చికెన్ గున్యా వివిధ రకాల వ్యాధులతో కాలు వాపులు, సొట్టలు, కాళ్ల వంపులు కట్టే సహాయంతో అంత చిక్కని వ్యాధులతో బాయ్ందోళన చెందుతున్నారు.



### అనారోగ్యం బారిన జనావాసాలు

దంతనూరు గ్రామంలో ఇటుక బట్టీలు జనావాసాలకు అతి సమీపంగా వెలుస్తుండటంతో ఇటుకలను కాల్చినప్పుడు వచ్చే విషపు పొగ వలన వాటి సమీప గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. గ్రామానికి సమీప ఇటుక బట్టీ ఉండటంతో రోజు ఉదయం రాత్రి పూట కాల్చిన ఇటుకల నుంచి వచ్చే పొగను పీల్చడం వలన వివిధ రకాల చాలా మంది అస్తమ, ఉబ్బసం వంటి రోగాల బారిన పడుతున్నారు. ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పత్రికల్లో ప్రకటనలు వచ్చిన ఫలితం కనిపించడం లేదు. గాలి నాణ్యత లేకపోతే మానవ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి మరియు విషపూరిత కాలుష్య కారకాలు వందలాది మంది జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ప్రజా నివాస ప్రాంతానికి 5 కిలోమీటర్ దూరంలో, ప్రధాన రహదారికి 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ బట్టీల నిర్వహణ కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా ఎటువంటి నియమాలు పాటించకుండా జనావాసాల మధ్య బట్టీలు ఏర్పాటు చేయడంతో దాని నుంచి వచ్చే కాలుష్యం వలన చాలా ఇబ్బందులు తలెత్తడంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

### అధికారుల చర్యలేవి

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు వెలుస్తున్న సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలో మట్టి కోసం చెరువులు, పొలాలు, గుట్టలను తవ్వుతున్నా అటవీశాఖ అధికారుల్లో చలనం కనిపించడం లేదు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నా బట్టీలపై దాడులు చేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారికి వచ్చే మామూళ్లతో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యాపారం జోరుగా సాగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# కష్టపడి పనిచేసే వారిని ప్రోత్సహించాలనే ఆలోచన సమాజంలో పెరగాలి

**– కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 25(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ న్యూ బస్టాండ్ ఏరియాలో అనేక వృత్తులలో ఉన్న వారి జీవిత విధానం ఏంటి?ఇబ్బందులు ఏంటి? తెలుసుకోవాలనే ఉద్దేశంతో వనపర్తి పట్టణ న్యూ బస్టాండ్ ఏరియాలో పర్యటించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారిని మనం ప్రోత్సహించాలి అనే ఆలోచన సమాజంలో పెరగాలి అలా ఆలోచించినప్పుడే రాష్ట్ర ఆర్థిక ఆదాయం కూడా పెరుగుతుంది. చిరు వ్యాపారులు కష్టపడి పండ్లు గాని కూరగాయలు గాని ఒక వ్యాపారం అవుతుందా లేదా అని తెలియని పరిస్థితిలో పనిచేస్తుంటారు. వారిని ప్రోత్సహిస్తే ఒక్క స్టోర్ నుంచి వందల స్టోర్లు పెట్టినా వ్యాపారులను కూడా మనం చూస్తున్నాము. వీరితోపాటు నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు ప్రాధాన్యత



ఇవ్వాలి ప్రభుత్వ సబ్సిడీలు మరియు లోన్స్ కులవృత్తులకు అందించినట్లయితే బాగుంటుందని తెలియజేశారు. ఉదాహరణకు ప్లాస్టిక్ వాడకం వల్ల కుమ్మరి వ్యాపారులు చాలా నష్టపోతున్నారు మరియు వర్షాలు రాకపోవడంతోటి పశువులకు ఆహారం లభించక మూగ జీవాలు దొరకగా కటిక వాళ్ళు కూడా వ్యాపారం సరిగా జరగలేదని చాలామంది వ్యాపారాలు జరగక కుల వృత్తులకు దూరమవుతున్నారని తెలిపారు.

# కుటుంబ సభ్యులతో కలిసి చిలుక మధుసూదన్ రెడ్డి హోలీ సంబరాలు



ఇబ్రహీంపట్నం, మార్చి 25(తీన్మార్ న్యూస్): టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి హోలీ సంబరాలు నిర్వహించారు. రంగులు పూసుకుంటూ వారు ఉత్సాహ వాతావరణంలో హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నియమించిన మల్లు రవిని మర్యాదపూర్వక కలిసిన నాయకులు



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 25(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు రవి మర్యాదపూర్వకరంగా కలిసిన పెద్దమందాడి మండలం అల్వాల గ్రామ నాయకులు తన విజయానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీకి పటిష్టంగా పనిచేస్తామని అతనికి మాట ఇచ్చారు. మల్లు రవి వారితో మాట్లాడుతూ నేను ప్రజాల మనిషిని ప్రజలతో ఎప్పటికీ ఉంటానని మీ గ్రామానికి మీ మండలానికి అభివృద్ధి చేస్తానని తెలియజేశారు భారీ మెజారిటీ తో మిమ్మల్ని గెలిపించుకుంటామని మీ యొక్క సేవలు మాకు చాలా అవసరమని నాయకుడు సాయికుమార్ రెడ్డి తెలియజేశారు. మర్యాదపూర్వకంగా కలిసినంక తర్వాత వట్టెం దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం లో మల్లు రవి తో పాటు వీలు అంత పాల్గొని దైవ దర్శనం చేసుకున్నారు ఈ సమావేశంలో నాయకులు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి తో పాటు కుప్పిరెడ్డి లక్ష్మి కాంత్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక సప్లై పట్ల హర్షం వ్యక్తం చేసిన గట్టు రాజు



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 25(తీన్మార్ న్యూస్): మానవునికి కూడు, గూడు, గుడ్డ అనేవి ఆత్మగౌరవానికి ప్రతీక, గత బిఆర్ఎస్ ప్రభుత్వం గూడు లేకుండా ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసింది. పెద్దమందడి మండలంలో మంగంపల్లి గ్రామంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తప్ప మరే ఇతర గ్రామాలలో కట్టించలేదు. గత ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టింది. దానిలో భాగంగానే మార్చి 11న ఖమ్మం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నమూనాను ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి వాగులో నుంచి ఇసుక రవాణాను ఉచితంగా పేద ప్రజలకు ఇవ్వాలని రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వడంతో వనపర్తి నియోజకవర్గ ప్రజల తరపున సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు





**- కొత్తకోట రోడ్డులో బస్సుల తనిఖీలు**
**- నిర్వహించిన పోలీసులు**

ఆత్మకూరు, మార్చి 25(తీన్మార్ న్యూస్): ఎన్నికల నియావళి పకడ్బందీగా అమలు జరుగుతుందని, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు సంబంధించిన సీఐ శివకుమార్ ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పట్టణ శివారులోని కొత్తకోట రోడ్డు వివిధ బస్సులను వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు అధిక డబ్బులు తీసుకువెళ్తే వాటికి సంబంధించిన రసీదులు చూయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. నేరం అంగీకరించిన నిందితులు!

హైదరాబాద్: ప్రైవేటు వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసులు మంగళవారం కస్టడీ పిటిషన్ వేయనున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరు అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నతోపాటు, ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావును కస్టడీకి కోరనున్నారు.

ఆ ముగ్గుర్నీ కలిపి విచారించాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న భుజంగరావు, తిరుపతన్న తాము ఫోన్ ట్యాపింగ్ చేశామని అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రణీత్‌రావుతో కలిసి ఆధారాలు ధ్వంసం చేశామని వారు అంగీకరించినట్లు సమాచారం. వారిచ్చిన సమాచారం మేరకు నాగోలు మూసీ వంతెన కింద హార్డ్‌డిస్క్‌ల భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. మరోవైపు విచారణ సమయంలో ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావు, రాధాకిషన్ పేర్లను నిందితులు వెల్లడించారని పోలీసులు తెలిపారు. వారిని కూడా విచారించాల్సి ఉన్నందున వారిపై లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు.

తొలుత ఎస్ఐబీలో ఆధారాల ధ్వంసం కేసులో అరెస్టయిన ప్రణీత్‌రావును విచారిస్తున్న క్రమంలో ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇదంతా అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే సాగినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు ప్రణీత్‌రావు వాంగ్మూలంలో



వెల్లడించాడు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు, ఉపఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీల ముఖ్యనేతలను లక్ష్యంగా చేసుకొని ట్యాపింగ్‌లకు పాల్పడినట్లు గుర్తించారు. భుజంగరావు ఎన్నికల ముందు వరకు పొలిటికల్ ఇంటెలిజెన్స్ విభాగంలో, తిరుపతన్న ఎస్ఐబీలో అదనపు ఎస్పీలుగా విధులు నిర్వర్తించారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఐన్యూస్ మీడియా నిర్వాహకుడు శ్రవణ్‌రావు అరువెల పాత్ర ఉన్నట్లు గుర్తించారు. ఈ ముగ్గురూ ఇప్పటికే దేశం దాటినట్లు వెల్లడి కావడంతో లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు.

# ప్రకృతి ప్రసాదించే పండుగ హోలీ

**- అల్వాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుదర్శన్ రెడ్డి**

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 25(తీన్మార్ న్యూస్): వసంత రుతువు రాకతో ప్రకృతిలో వచ్చే మార్పుకు సంకేతంగా జరుపుకునే పండుగ హోలీ అని కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, అల్వాల్ గ్రామ యువత ఆధ్వర్యంలో సోమవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకృతిలో మాదిరిగానే మనిషి జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని వాటన్నిటినీ అధిగమిస్తూ సంవత్సరానికి ఒక సారి ఎలాంటి భేదభావం, లేకుండా అందరు కలిసి రంగులతో జరుపుకునే పండుగ హోలీ



అని ఆయన పేర్కొన్నారు. ఇది భారతీయుల సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను ప్రబోధిస్తుందని తెలిపారు. నిర్వాహకులు గ్రామంలో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ కేరింతలతో హోలీని జరుపుకున్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని భర్త బలవన్మరణం

రాజన్న సిరిసిల్ల : ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని కొలనూర్ గ్రామంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ అంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ గూడూరి సాగర్ (28), అదే కాలనీకి చెందిన అనూష అనే అమ్మాయిని ఐదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.ఆ తర్వాత అత్తవారి ఇంట్లోనే నివాసం ఉంటూ జీవనం సాగించాడు. అయితే, కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు తలెత్తడంతో పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. ఈ క్రమంలో అనూషను రావాలని కోరగా, ఆమె రాకపోవడంతో, ఆదివారం రాత్రి సమయంలో సాగర్ తన తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. వారంతా రాత్రి సమయంలో నిద్రలో ఉండగా సాగర్ చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.



సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# లోక్ సభ బరిలో వీరప్పన్ కుమార్తె..

వీరప్పన్.. రెండు రాష్ట్రాలను గడగడలాడించిన స్మగ్లర్. అతను గంధపు చెక్కలను స్మిగ్లింగ్ చేసేవాడు. అతన్ని ఎట్టకేలకు ఎన్ కౌంటర్ లో మట్టుబెట్టారు. వీరప్పన్ గురించి చాలా సినిమాలు వచ్చాయి. అయితే వీరప్పన్ పేరు మరోసారి వార్తల్లో నిలిచింది. వీరప్పన్ రెండో కుమార్తె విద్యా రాణి వీరప్పన్ ఈ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. విద్యా రాణి తమిళనాడులోని కృష్ణగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. విద్యారాణి 2020లో బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే. ఆమె రాష్ట్ర యువజన విభాగానికి ఉపాధ్యక్షురాలిగా పని చేశారు. ఆమె తాజాగా నామ్ తమిళర్ కట్చి (ఎన్‌టీకే)లో చేరారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో నామ్ తమిళర్ కట్చి పార్టీ తమిళనాడులోని 39 లోక్ సభ స్థానాలతో పాటు పుదుచ్చేరి స్థానంలో కూడా పోటీ చేస్తుంది. విద్యా రాణి మూడో తరగతి చదువుతున్న సమయంలో తమిళనాడు, కర్ణాటక సరిహద్దులోని గోపీనాథమ్ గ్రామంలోని తాతయ్య ఇంట్లో తన తండ్రి వీరప్పన్‌ను కలిసినట్లు చెప్పారు.తను వీరప్పన్‌ను కలవడం అదే మొదటి సారే కాదు చివరి సారి అని విద్యా రాణి భావోద్వేగానికి గురయ్యారు. విద్యా వాణివృత్తిరీత్యా న్యాయవాది. అంతే కాకుండా ఆమె



కృష్ణగిరిలో ఒక పాఠశాలను కూడా నడుపుతున్నారు. తన తండ్రి వీరప్పన్ కలిసినప్పుడు జీవితానికి కొత్త దిశానిర్దేశం చేశారని విద్యా రాణి చెప్పారు. ఈ సారి లోక్ సభ ఎన్నికల్లో చాలా మంది సెలబ్రిటీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోను న్నారు. బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కు బీజేపీ టికెట్ ఇచ్చింది. ప్రజలకు సేవ చేసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. ఆమె తన స్వస్థలమైన హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి బీజేపీ టికెట్‌పై పోటీచేయబోతున్నట్లు ప్రకటించారు. బీజేపీలో చేరడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వివరించారు.

# 16 మీడియా సంస్థలకు రాజేంద్ర ప్రసాద్ లీగల్ నోటీసులు.. ఒక్కో మీడియా సంస్థపై రూ. 10 కోట్ల దావా..

హైదరాబాద్ : రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన డ్రగ్స్ కేసులో తప్పుడు వార్తలు ప్రసారం చేసిన 16 మీడియా సంస్థలకు రాజేంద్ర ప్రసాద్ పాకాల లీగల్ నోటీసులు పంపారు.

ఒక్కో మీడియా సంస్థపైన రూ. 10 కోట్ల దావా.. మొత్తంగా రూ. 160 కోట్లకు దావా వేశారు పాకాల. రాడిసన్ బ్లూ హోటల్లో జరిగిన డ్రగ్స్ దందాలో సూత్రధారి రాజేంద్రప్రసాద్ పాకాల అని పలు మీడియా సంస్థల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో తన మీద అనవసర వార్తలు రాశారని మీడియా సంస్థలకు లీగల్ నోటీసులు పంపారు.

అసత్య కథనాలతో తన పరువుకు భంగం కలిగించారని పాకాల రాజేంద్రప్రసాద్ నోటీసుల్లో తెలిపారు. ఒక్కో మీడియా సంస్థపై రూ. 10 కోట్ల దావా చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. తప్పుడు కథనాలను వారంలోగా ఆన్‌లైన్‌లో నుంచి తొలగించాలని ఆదేశించారు. ఆయా మీడియాసంస్థలతోపాటు గూగుల్ ఇండియా, యూట్యూబ్ సంస్థలకు రాజేంద్రప్రసాద్ నోటీసులు పంపారు. ఉద్దేశపూర్వకంగా తన పరువు నష్టం కలిగించారని, తాను అనుభవించిన మానసిక వేదనకు పరిహారం చెల్లించాలని నోటీసుల్లో డిమాండ్ చేశారు. తనకు ఆయా సంస్థలు క్షమాపణ కూడా చెప్పాలని కోరారు.



16 మీడియా సంస్థలు ఇవే..

1. తెలుగు సమయం
2. హిట్‌వీ తెలుగు
3. తుపాకీ మీడియా ప్రయివేట్ లిమిటెడ్
4. హైదరాబాద్ మీడియా హౌజ్ ప్రయివేట్ లిమిటెడ్
5. హ్యాష్‌ట్యాగ్ యు
6. ఏషియన్ ఎక్స్‌టీ డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్
7. ఏషియానెట్ న్యూస్ తెలుగు
8. ఆంధ్రా విషెష్
9. స్లాష్ మీడియా అండ్ టెక్నాలజీస్
10. యోయో మీడియా ప్రయివేట్ లిమిటెడ్
11. ఒకే టీవీ మీడియా అండ్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రయివేట్ లిమిటెడ్
12. ప్రవాస మీడియా ఎల్ఎల్‌పీ
13. వైల్డ్ వూల్ఫ్ న్యూస్
14. దాసరి శ్రీనివాస్(కాళోజీ టీవీ)
15. యూట్యూబ్ ఇన్
16. గూగుల్ ఎల్ఎల్‌సీ – ఇండియా లెయిజన్ ఆఫీసర్

# హోలీ రోజు విషాదం.. వార్ధా నదిలో గల్లంతైన యువకులు మృతి

కొమురంభీం జిల్లా: హోలీ పండుగ రోజు అసిఫాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నదిలో స్నానికి వెళ్లి గల్లంతయిన యువకుల కథ విషాదంగా ముగిసింది.

కౌటాల మండలం తాటిపల్లి సమీపంలోని వార్ధా నదిలో ఈతకు వెళ్లిన నలుగురు యువకులు విగతజీవులుగా మారారు. మృతులను కౌటాల మండలం నదీమబాద్‌కు చెందిన కమలాకర్(22), సంతోష్(25), ప్రవీణ్(23), సాయి(22)గా గుర్తించారు.

కౌటాల మండలం నదిమాబాద్ గ్రామానికి చెందిన నలుగురు యువకులు సోమవారం సంతోషంగా హోలీ ఆడుకున్నారు. స్నేహితులపై రంగులు చల్లుకుంటూ.. సెల్ఫీలు దిగి హోలీ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్నేహితులతో కలిసి స్నానం చేసేందుకు తాటిపల్లి వద్దనున్న వార్ధా నదికి వెళ్లారు. నీటిలో స్నానం చేస్తుండగా..

నలుగురు కొట్టుకుపోయారు.

గమనించిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రిస్క్యూ టీం అక్కడికి చేరుకొని గజ ఈతగాళ్లతో



గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చెపట్టిన ఫలితం లభించలేదు. నలుగురు నీటిలో మునిగి మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాలను కౌటాల దవాఖానకు తరలించారు. పండుగ నాడుఒకే సారి నలుగురు స్నేహితులు మృతి చెందడంతో బాధితుల కుంటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి..

# కొత్తూరులో 15 లక్షల విలువైన ఆల్ఫాజోలం సీజ్

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లా కొత్తూరులో భారీగా ఆల్ఫాజోలం పట్టుబడింది. కొత్తూరులో ఆల్ఫాజోలం తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.వారి నుంచి కిలో ఆల్ఫాజోలం స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ. 15 లక్షలు ఉంటుందని చెప్పారు. ముఠాలో ముగ్గురిని పట్టుకున్నామని, మరొకరు తప్పించుకున్నారని అధికారులు వెల్లడించారు. మూడు ఫోన్లు, కారును సీజ్ చేశామని చెప్పారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా, అనిల్ గౌడ్ అనే వ్యక్తి ఏడాది క్రితం సుధాకర్, శరత్‌బాబులతో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడని ప్రాథమిక విచారణలో తేలింది. అంతా కలిసి నాగర్ కర్నూలుకు చెందిన నర్సింహులు అనే వ్యక్తి నుంచి ఆల్ఫాజోలం సేకరిస్తున్నారని తెలిసింది. దానిని చుట్టుపక్కల జిల్లాల్లోని



కల్లు దుకాణాలకు అమ్ముతున్నట్లు వెల్లడైంది. పట్టుబడిన కిలో ఆల్ఫాజోలం సుమారు 6 లక్షల లీటర్ల కల్లులో కలపడానికి సరిపోతుందని అధికారులు పేర్కొన్నారు.

# అయోధ్య రామమందిరంలో రంగోత్సవాలు

అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని అయెధ్య రామమందిరంలో మొదటిసారి హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం హోలీ పండగను పురస్కరించుకొని భక్తులు రంగోత్సవం జరుపుకున్నారు.

ఈ ఉత్సవానికి సంబంధించిన ఫొటోలను శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

సోమవారం భక్తులు పెద్దఎత్తున రామ్‌లల్లాను దర్శించుకున్నారు. హనుమాన్‌గర్హి ఆలయంలోని దేవుని విగ్రహానికి రంగులు చల్లడంతో ఈ వేడుక ప్రారంభమైంది. భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ రంగులు చల్లుకుంటూ ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ మాట్లాడుతూ బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ఎలాగైతే వేల సంఖ్యలో భక్తులు రాముడిని దర్శించుకున్నారో, అలాంటి కోలాహలం నేడూ నెలకొంది. అయోధ్యకు బాలరాముడు



రావడంతో ఈ సంవత్సరం హోలీ వేడుకలు మరింత సంబరంగా జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. భక్తుల కోసం ఆలయ ట్రస్టు ప్రత్యేక ఏర్పాట్లుచేసిందని తెలిపారు.

# 17న శ్రీరామనవమి కల్యాణం..

హైదరాబాద్: దక్షిణాది అయోధ్య భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో వచ్చే నెల 17న శ్రీరామనవమి సందర్భంగా కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన సెక్టార్ టికెట్లను సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. నవమి రోజు ఉభయ దాతల టికెట్ రుసుము రూ. 7,500 కాగా దీనిపై ఇద్దరికి ప్రవేశం ఉంటుంది. అదేవిధంగా రూ. 2500, రూ. 2000, రూ. 1000, రూ. 300, రూ. 150 టికెట్లపై ఒక్కరికి ప్రవేశం కల్పిస్తారు. ఏప్రిల్ 18న పట్టాభిషేక మహోత్సవం సెక్టార్ టికెట్ల ధరను రూ. 1500, రూ. 500, రూ. 100గా నిర్ణయించారు. వీటిని కొనాలనుకునేవారు bhadradritemple. telangana. gov.in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని అధికారులు తెలిపారు. కల్యాణం రోజున ప్రత్యక్షంగా రాలేని భక్తులు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలతో పూజ చేయించుకునే వెసులుబాటునూ కల్పించారు. దీనికోసం రూ. 5 వేలు, రూ. 1116 టికెట్లనూ వెబ్‌సైట్‌లో ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని వెల్లడించారు. కాగా, సెక్టార్ టికెట్లు బుక్ చేసుకున్నవారు ఏప్రిల్ 1 నుంచి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు రామాలయ కార్యాలయం (తానీషా కల్యాణ మండపం)లో తమ ఒరిజినల్ ఐడీ కార్డులను చూపించి టికెట్లు తీసుకోవాలని చెప్పారు.

# కలిసికట్టుగా పనిచేయండి

## - ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నేతలతో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలంతా కలిసికట్టుగా పనిచేసి మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాలను గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్సీ అభ్యర్థి,ముఖ్యనేతలతో ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. దాదాపు రెండు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఇతర అంశాలపై నేతలతో చర్చించారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్ధేశం చేశారు. పోలింగ్ బూత్‌ల వారీగా నేతలు బాధ్యతలు తీసుకుని సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవను ప్రజలకు వివరించాలన్నారు. వంద రోజుల ప్రజా పాలనలో కాంగ్రెస్ అమలు చేసిన గ్యారంటీలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. నేతలంతా సమన్వయంతో పనిచేసి ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలతో పాటు ఎమ్మెల్సీని గెలిపించుకోవాలని కోరారు.

# మహిళా వికలాంగులపై వేధింపులు అరికట్టాలి

## - రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలి
## - సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం : ఎన్‌పీఆర్‌డీ మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సులో టి జ్యోతి




హైదరాబాద్: మహిళా వికలాంగులపై వేధింపులు అరికట్టాలనీ, వారికి ప్రత్యేక రక్షణ తీసుకురావాలని ఐద్వా సీనియర్ నాయకురాలు టి జ్యోతి డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా వికలాంగుల సాధికారత.. సంక్షేమంపై రాష్ట్ర సదస్సులో రెండో రోజు నిర్వహిస్తున్న 'మహిళా ఉద్యమం సాధించిన విజయాలు' అనే అంశంపై ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ లక్ష్మి పథకంతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ల అమలులో 5శాతం మహిళా వికలాంగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు అనే కారణంతో వారిని సామాజిక కార్యక్రమాలకు దూరం పెట్టటమేంటని ప్రశ్నించారు. పెండ్లితో సంబంధం లేకుండా ప్రభుత్వ పథకాలు మహిళా వికలాంగులకు ఇవ్వాలన్నారు. గృహ హింస చట్టం మహిళా వికలాంగులు వినియోగించుకునే విదంగా అవసరమైన మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో మహిళలకు ఎందుకు రక్షణ కల్పించడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చిన పదేండ్ల కాలంలో హింస పెరిగిందని చెప్పారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, మహిళా విభాగం కన్వీనర్ సాయమ్మ, రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్,ఉపాధ్యక్షులు వరమ్మ, స్వామి, రాజు, యశోద, అరిఫా, సహాయ కార్యదర్శులు దశరథ్, కాషప్ప, లక్ష్మి, , రాష్ట్ర నాయకులు రాధమ్మ, జయలక్ష్మి, షాహినా బేగం, లలిత, సావిత్రి, లింగన్న, గౌతమ్,ప్రకాష్, ప్రభు స్వామిలతో పాటు వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థపై నూతన ప్రభుత్వం దృష్టి సారించాలి

## - యుటీఎఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నల్లగొండటౌన్: విద్యావ్యవస్థ బాగు కోసం నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. యూటీఎఫ్ సంఘం వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎస్‌యుటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన 'ఉపాధ్యాయ ఉద్యమం- నేటి సవాళ్లు' అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పదేండ్లకాలంలో పాఠశాల విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురై ప్రమాణాలు తగ్గిపోయాయని విమర్శించారు. నూతన ప్రభుత్వం విద్యాశాఖపై దృష్టి కేంద్రీకరించి, మెరుగైన విద్య కొరకు విద్యాశాఖను పునర్‌సమీక్షించాలని కోరారు. అప్పారి వెంకటస్వామి లాంటి నాయకులు నిస్వార్థమైన సేవలందించడం వల్ల నేడు ఉపాధ్యాయులు మెరుగైన వసతులు అనుభవిస్తున్నారని తెలిపారు. టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధాన పత్రం విద్యను కాషాయీకరించే విధంగా ఉందన్నారు. కవి ఎగ్బాల్, రోమిల్లా థాపర్ రచనలను, భగత్‌సింగ్ లాంటి వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగిస్తున్నారని విమర్శించారు. సభ అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ పరిస్థితిపై వర్క్‌షాప్ నిర్వహించారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తీసుకోవాల్సిన కర్తవ్యాలపై చర్చించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, జి.నాగమణి, రాష్ట్ర మైనారిటీ గురుకులాల అధ్యక్షులు జి.రాంబాబు, టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశం, ఉపాధ్యక్షులు శ్రీనివాసచారి, అరుణ, కోశాధికారి శేఖర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సీహెచ్.అరుణ, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జి.నర్సింహ, రాజు, విజయలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సరళ, గోవర్ధన్, జిల్లా పౌరస్పందన వేదిక అధ్యక్షులు అంజిరెడ్డి, తాప్రా అధ్యక్షులు శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడిని నివారించాలి

## - చేవెళ్ల మండలంలో నిరసన



చేవెళ్ల: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలోని దళిత వాడలో తీవ్ర నీటి ఎద్దడి ఉందని, సమస్యను పరిష్కరించాలని రోడ్డుపై బైటాయించి గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రత్యేక పాలన కొనసాగుతున్నందున ఎవరికి చెప్పాలో తెలియక, అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఎదురైందని తెలిపారు. మార్చి నెలలోనే ఈ విధంగా ఉంటే ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఏంటనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా, గ్రామస్తుల ఆందోళనతో స్పందించిన ప్రత్యేక అధికారులు.. వారికి ట్యాంకర్ల ద్వారా నీటిని అందజేశారు

# పత్తి మిల్లులో భారీ అగ్నిప్రమాదం

## - రూ:8 కోట్ల మేర నష్టం



మాగనూర్: షార్ట్ సర్క్యూట్‌తో పత్తి మిల్లు కాలిబూడిదైంది. ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో మిల్లులో ఉన్న పత్తి బండిల్స్, జిన్నింగ్ చేయడానికి తీసుకొచ్చిన విత్తనాలు అగ్నికి ఆహుత య్యాయి. ఈ ఘటన నారాయణపేట జిల్లా మాగనూరు మండలం వడ్వాట్ గ్రామ సమీపంలో జరిగింది. మిల్లు యాజ మాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. రెండేండ్ల కిందట నిర్మించిన వడ్వాట్ గ్రామ సమీపంలోని బసవేశ్వర జిన్నింగ్ కాటన్‌లో శనివారం రాత్రి 11:40 నిమిషాలకు షార్ట్ సర్క్యూట్‌తో మిల్లులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గమనించిన పక్కనున్న రైస్ మిల్లు కూలీలు..

మిల్లు యాజమాన్యానికి విషయం తెలిపారు. అలాగే, వారంతా మిల్లు దగ్గరికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అక్కడికి చేరుకున్న మిల్లు యజమాని వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. నారాయణపేట, మక్తల్ నుంచి పెద్ద ఎత్తున ఫైర్ ఇంజన్లు, ఇతర వాటర్ ట్యాంకర్లను రప్పించి మంటలు ఇతర మిల్లులకు వ్యాపించకుండా అదుపు చేశారు. మిల్లుతో పాటు, జిన్నింగ్ కోసం తెచ్చిన విత్తనాలు, పత్తి పూర్తిగా కాలిపోయాయి. దాదాపుగా రూ. 8 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు మిల్లు యాజమాన్యం తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని పూర్తిగా కాలిపోయిన మిల్లును పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంత పెద్ద మొత్తంలో అగ్నిప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమన్నారు. ఈ ప్రమాదంలో బాధితులకు అన్ని రకాలుగా మద్దతుగా ఉంటానని ధైర్యం చెప్పారు.

# ఇంటర్ విద్యార్థులకు జేఈఈ అనర్హతను ఎత్తివేయాలి

హైదరాబాద్: జేఈఈ అడ్వాన్స్‌కు 2022 సెప్టెంబర్‌కు ముందు పాసైన వారు అర్హులు కారనే నిబంధనను వెంటనే ఎత్తివేయాలని విద్యార్థి, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి నాగరాజు, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మణికంటరెడ్డి, పుట్ట లక్ష్మణ్, ఎం.పర్శరాములు, మహేష్, అనిల్ జాదవ్, విజరు, పావని, నాగరాజులు ఆదివారం హైదరాబాద్‌లో సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రం తాజాగా తీసుకొచ్చిన నిబంధనల వల్ల ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిబుల్ ఐటీ మొదలగు జాతీయ విద్యా సంస్థల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోనున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# నేటి సమాజానికి భగత్‌సింగ్‌లే అవసరం

## - భగత్‌సింగ్ భావజాలాన్ని యువత పాటిస్తూనే సమాజంలోకి తీసుకెళ్లాలి
## - ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ యువజన ఉత్సవాల ముగింపు సభలో పలువురు వక్తలు





సుల్తాన్‌బజార్: భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మార్చి 1 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన భగత్‌సింగ్ స్మారక యువజన ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిర్‌లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డీవైఎఫ్ఐ) హైదరాబాద్ జిల్లా కార్యదర్శులు అశోక్ రెడ్డి, ఎండీ జావిద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రముఖ సినీ నటులు, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. భగత్‌సింగ్ ఆశయాలు చాలా గొప్పవని, ఆయన ఆలోచనలు విద్యార్థులు అనుసరిస్తూనే సమాజంలోకి పోవడానికి కృషి చేయాలన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని విద్యార్థుల్లోకి తీసుకెళుతున్న ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐను అభినందించారు. శివారెడ్డి మాట్లాడుతూ.. సమాజాన్ని పక్కదోవ పట్టించే అంశాలపై నేటి యువత కేంద్రీకరిస్తూ కుటుంబం, దేశం గురించి ఆలోచించడం లేదన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉంటూ దేశం కోసం యువత ఆలోచించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. యువకులు భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని సమస్యలపై పోరాడాలని సూచించారు. భగత్‌సింగ్ పేరుతో యువజనోత్సవాలు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ పాత్ర ఆద్వితీయం అని కొనియాడారు. ప్రతేడాది ఇలానే యువజన ఉత్సవాలు నిర్వహించి విద్యార్థులు, యువతలో చైతన్య నింపాలని కోరారు. అనంతరం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగరాజు, వెంకటేష్ మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజుగురు, సుఖ్‌దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆలోచనలను రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నామన్నారు. నేటి సమాజంలో భగత్‌సింగ్ ఆలోచన విధానం చాలా అవసరమని తెలిపారు. భగత్ సింగ్ తన చిన్నతనం నుండే జాతీయోద్యమం లో పాల్గొని, సమాజంలోని అసమానతలు, మత విద్వేషాలు, వివక్షతలకు వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తుచేశారు. అలాంటి అమరవీరుల అశయాలకు అనుగుణంగా నేడు యువత కూడా పోరాడాలని తెలిపారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పవిత్ర, జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, వీరేందర్, కవిత, నాయకులు అభిమన్యు, విగేష్, చరణ్ శ్రీ, అజరు, శివ గణేష్, దాసు, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# చారిత్రక వక్రీకరణ చిత్రం 'రజాకార్'

హైదరాబాద్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వాస్తవ చరిత్రను వక్రీకరిసస్తూ 'రజాకార్' చిత్రాన్ని తీసారని పలువులు వక్తలు అభిప్రాయపడ్డారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే) ఆధ్వర్యంలో 'ముస్లింలపై ద్వేషం రెచ్చగొట్టడానికేనా రజాకార్ సినిమా' అంశంపై ఆదివారం జరిగిన వెబినార్‌లో ఆలిండియా కిసాన్‌సభ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, ఢిల్లీ యూనివర్సిటీ చరిత్ర విభాగం విశ్రాంత ప్రొఫెసర్ ఐ తిరుమలి మాట్లాడారు. ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ అధ్యక్షత వహించారు. సంఘ్‌పరివార్ శక్తులు ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టడం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అర్థాన్ని మార్చి, దాన్ని హిందూ, ముస్లిం ఘర్షణగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. అనేక అవాస్తవాలు ఈ సినిమాలో ఉన్నాయనీ, పార్లమెంటు ఎన్నికలకు ముందు కేవలం ఓట్‌బ్యాంక్ రాజకీయం కోసమే ఈ సినిమా నిర్మాణం జరిగిందన్నారు. సినిమాలో తెలంగాణ విముక్తి అనే పదాన్ని పదేపదే వాడారని అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజాంపై జరిగింది అక్షరాలా వర్గ పోరాటమేననీ, దానిలో అన్ని కులాలు, మతాలు ఏకమై పీడిత ప్రజలుగా జమీందారీ, పెట్టుబడిదారీ విధానంపై పోరాడారని విశ్లేషించారు. నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా 5 ఏండ్ల 3 నెలలు ఈ పోరాటం జరిగిందన్నారు. అందువల్లే 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, 1948 సెప్టెంబర్ 18 వరకు నిజా సర్కారే ఇక్కడ రాజ్యాన్ని పాలించిందని వివరించారు. తెలంగాణలో ఐదుకోట్ల ఎకరాల భూమి ఉంటే 3 కోట్ల ఎకరాలు రైతాంగ పట్టా భూమి, (దివానీ) 1.5 కోట్ల ఎకరాల భూమి జమీందారులకు, 55 లక్షల ఎకరాలు నిజాంకు (సర్ఫ్‌కాజ్) భూములు ఉన్నాయన్నారు. కానీ ఈ మొత్తం భూముల్లో జమీందారుల ఆధీనంలోనే వ్యవసాయం జరిగేదనీ, శిస్తు కట్టలేక రైతులు భూములు వదిలేస్తే, వారిని వెతికి పట్టుకొచ్చి బలవంతంగా శిస్తులు వసూలు చేసేవారని చరిత్రను గుర్తుచేశారు. జుట్టు పెంచుకుంటే, మగపిల్లాడు పుడితే పన్ను వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. నిజాం భూములు, జమీందారుల భూములు దున్నాకే రైతులు సొంత భూములు దున్నుకోవాలనీ, అప్పటికి వర్షాకాలం వెళ్లిపోయేదని చెప్పారు. వెట్టిచాకిరీ అన్ని కుటుంబాలకు ఉండేదనీ, ప్రజలు బానిసత్వంలో ఉండేవారనీ, మహిళలు జమీందారుల ఇండ్లలో దాసీలుగా ఉండేవారని చారిత్రక సత్యాలను వెల్లడించారు. ఏఏ జమీందారులకు ఎన్నెన్ని వేల ఎకరాల భూములు ఉండేవో అంకెలతోసహా వివరించారు. ఊళ్లో గుడి, బడి లేకున్నా, గడీ మాత్రం ఉండేదనీ, ప్రతి 10 ఊళ్లకు ఒక దొర ఉండేవారనీ, పండిన పంట పన్నుల కింద జమ చేసుకొనేవారని చెప్పారు కరువు వచ్చినప్పుడు అడవుల్లోకి వెళ్లి గడ్డలు తవ్వుకొని పొట్టనింపుకొనే దుస్థితిలో ఆనాటి ప్రజానీకం ఉండేదన్నారు. 7వ నిజాం హయాంలో అరాచకాలు పెచ్చరిల్లాయి. ఖాసీం రజ్వీ సైన్యం. నిజాం సైన్యం. జమీందార్ల సైన్యం కలిసి గ్రామాలపై అరాచకాలు సృష్టించాయన్నారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో తాడిత, పీడిత ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఏకమై సాయుధ పోరాటంలో భాగస్వాములు అయ్యి, 3వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, తెలంగాణలో మాత్రం నిజాం సర్కార్ పాలనే కొనసాగిందన్నారు. ఇక్కడి పోరాటాలను అణచివేయాలనే ఉద్దేశ్యంతో భారతసైన్యం వచ్చాక, నిజాం బొల్లారంలో లొంగిపోయారనీ, దాన్నే విముక్తి, విమోచనం అంటున్నారన్నారు. విలీనం చేస్తే సైన్యం వెళ్లిపోవాలనీ కానీ అలా జరగలేదని వివరణ ఇచ్చారు. భారతసైన్యం ఇక్కడి కమ్యూనిస్టులను పట్టుకొని కాల్చిచంపింది, ఆ సమయంలో 1,500 మంది కమ్యూనిస్టులు సైన్యం చేతిలో మరణించారని ఉదహరించారు. సైన్యాన్ని విమర్శించకూడదని అంటారనీ, కానీ పటేల్ ఆధ్వర్యంలో జరిగింది విలీనమో, విద్రోహమో అనుభవించినవాళ్లకు తెలుస్తుందని అన్నారు. విలీనం తర్వాత భారతసైన్యం అనేక విపరీత దాష్టీకాలకు పాల్పడిందనీ, కాన్సన్‌ట్రేషన్ క్యాంపులు పెట్టి గ్రామాల్లో ప్రజల్ని హింసలకు గురిచేశారని చెప్పారు. రజాకార్ సినిమాలో సెప్టెంబర్ 18 వరకే చూపించారనీ, ఆ తర్వాత చరిత్రను ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. నెహ్రూ ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం నిజాంను రాజ్‌ప్రముఖ్‌గా ప్రకటించిందనీ, ఖాసీం రిజ్వీని రక్షించారని చెప్పారు. నిజాం తన డబ్బును ప్రభుత్వానికి చెప్పే, ఇంగ్లండ్‌కు తరలించుకెళ్లారనీ, దానికి భారత ప్రభుత్వం పూర్తిగా సహకరించిందని వివరించారు. నిజాం రాజ్యం భారతదేశంలో విలీనం అయ్యాక కూడా 1951 వరకు తెలంగాణ ప్రజలపై నిర్భంధం కొనసా గిందనీ, భారత సైన్యం వచ్చాక విద్రోహమే జరిగింది తప్ప, ఎలాంటి. మార్పు రాలేదన్నారు. అప్పటి ప్రధాని నెహ్రూ రక్షిత కౌలుదారీ చట్టాన్ని ప్రకటిం చాకే కమ్యూనిస్టులు పోరాటం విరమించారని గుర్తుచేశారు. చరిత్ర తెలిసిన వాళ్లు రజాకార్ సినిమాను అసహ్యించుకుంటున్నారనీ, గాంధీని తీసేసి, ఆస్థానంలో వీర సావర్కర్‌ను పెడుతు న్నారనీ, పిరికిపంద సావర్కర్ వీరుడు ఎలా అవుతాడని ప్రశ్నించారు. సాయుధ రైతాంగ పోరాట విరమణ రోజే ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భవించిందనీ, ఆ తర్వాత జన్‌సంఘ్‌గా మారి, ఆటు తర్వాత జనతా పార్టీగా రూపాంతరం చెందిందని విశ్లేషిం చారు. వీరెవరూ నిజాం పోరాటంలో పాల్గొన్నవారు కాదనీ, చాకలి ఐలమ్మ వేషాభాషల్ని సినిమాలో వక్రీకరించా రన్నారు. అప్పటి కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకున్నాకే సర్దార్ పటేల్ హైదరాబాద్‌కు వచ్చారే తప్ప, ఆయన ఒక్కడి నిర్ణయం కాదని స్పష్టంచేశారు. నిజాం ఇండియన్ ఆర్మీని వ్యతిరే కించద లుచుకోలేదనీ, ఆ శక్తి తనకు లేదని అప్పటికే ఆయన గ్రహించారని విశ్లేషించారు. రజాకార్ సినిమా థియేటర్లలో 20, 30 మందికన్నా పెద్దగా జనం ఎవరూ లేరనీ, వారు కూడా చారిత్రక వక్రీకరణల్ని చూసి నవ్వుకుంటున్నారని అన్నారు.



# ప్రజాపంపిణీ, అక్రమాలపై ప్రభుత్వం దృష్టి

- బినామీ డీలర్లకు చెక్
- ఈ-పాస్ లాగిన్ లో మార్పులు
- డీలర్ తోపాటు మరో ఇద్దరికే అవకాశం

మల్హర్ రావు: ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలు అరికట్టడంతోపాటు, బినామీ రేషన్ డీలర్లకు చెక్ పెట్టేదిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల పౌరసరఫరాల శాఖ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన డీఎస్ చౌహన్ ఆదిశగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. బినామీ డీలర్ల గుర్తింపు కోసం క్షేత్ర స్థాయిలో సర్వేతో పాటు, ఈపాస్ లాగిన్ లోనూ మార్పులు చేసినట్లుగా తెలుస్తోంది. డీలర్ తోపాటు రక్త సంబందికులు మాత్రమే ఈ యంత్రంలో లాగిన్ అయ్యేలా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇది వరకు నలుగురుకి అవకాశం

ఇదివరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలంటే తనకు కేటాయించిన ఈ పాస్ మీషన్ లో తన వేలిముద్ర ద్వారా లాగిన్ కావాలి. ఒకవేళ డీలర్ అనారోగ్యానికి గురైన, ఇతరత్రా ప్రత్యేక పరిస్థితుల్లో పౌరసరఫరాల శాఖ వారికి వేసలుబాటు కల్పించింది. డీలర్ ప్రతిపాదించిన మరో ముగ్గురు వ్యక్తులు లాగిన్ అయ్యే అవకాశం కల్పించారు. అదే అదునుగా కొంతమంది బినామీలకు తెరలేపారు. అయితే బినామీలుగా వచ్చిన వారు ఇష్టానుసారంగా దుకాణాలు తెరవడ, సకాలంలో బియ్యం పంపిణీ చేయకుండా కార్డుదారులకు ఇబ్బందులు కలిగించారు. అర్హులైన వారికే ఈ పాస్ లాగిన్ కు అవకాశం ఇవ్వాలని గతంలో నుంచే నిబంధనలు ఉన్నప్పటికీ కొంతమంది రెవెన్యూ అధికారులు వాటిని పట్టించుకోలేదు. ఈ పాస్ లో వేలిముద్రలు నమోదు చేసే అవకాశం తహశీల్దార్లకె ఉంటుంది. అయితే రెవెన్యూ సిబ్బంది కొంతమంది తహశీల్దార్ల తెలియకుండానే డీలర్లతో కుమ్మక్కై వారు చెప్పిన వేలిముద్రలు సేకరించి మిషన్ లో నమోదు చేశారు. దీంతో పలుచోట్ల డీలర్లు కాకుండా బినామిలు పెత్తనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో అందిన ఫిర్యాదుల నేపథ్యంలో



పౌరసరఫరాల శాఖ ప్రక్షాళన చేపట్టింది.

క్షేత్రస్థాయిలో సర్వే

బినామీ డీలర్లను గుర్తించాలనే పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టారు. గత జనవరిలో తమ పరిధిలోని ప్రతి దుకాణాన్ని తనిఖీ చేసి వివరాలు అరా తీశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవారిని అధికారులు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికను అందించారు. బినామీ డీలర్లకు, అక్రమాలకు బ్రేక్ పెట్టేలా ఈ పాస్ లాగిన్ లో మార్పులు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

తాజాగా రక్త సంబంధికులకే

బియ్యం పంపిణీ పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ పాస్ లాగిన్ లో మార్పులు చేశారు. ఇక నుంచి ఎవరు పడితే వారు బియ్యం పంపిణీ చేసే అవకాశం ఉండకుండా డీలర్ తోపాటు వారి కుటుంబీకుల్లో ఇద్దరికి మాత్రమే లాగిన్ అవకాశం కల్పించారు. భార్య, లేదా భర్త తోపాటు వారి పిల్లలకు అవకాశం ఉంటుంది. వారి ఇంట్లో సోదరి, సోదరులకు ఇవ్వకూడదని నిర్ణయించారు. ఒక వేళ డీలర్ కు పెళ్లి కాకపోతే అతడితోపాటు తల్లిదండ్రులకు అవకాశం కల్పించారు. నామినిలు రేషన్ కార్డులో పెరు కలిగి ఉండడంతో పాటు తహశీల్దార్ డిక్లరేషన్ ఇచ్చిన వారి వివరాలను స్కాన్ చేసి ఈ పాస్ మిషన్ లో నమోదు చేస్తారు.

# ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి: ఎస్పీ అఖిల్

- ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేల భరోసా..
- వేములవాడ పట్టణంలో జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్..

వేములవాడ: శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు ధైర్యంగా ,స్వేచ్ఛగా వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లాలో కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వేములవాడ పట్టణంలో తిప్పపూర్ బస్టాండ్ నుండి గుడి నుండి బద్దీ పోచమ్మ,పోలీస్ స్టేషన్ మీదుగా చెక్కపెల్లి బస్టాండ్ ,కోరుట్ల బస్టాండ్ వరకు ఫ్లాగ్ మార్చ్ సాగింది.

అనంతరం ఎస్పీ అఖిల్ మాట్లాడుతూ: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ



సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లాలో 06 చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అంతే కాక జిల్లా పరిధిలో. డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని రూ.50,000 రూపాయల నగదు కంటే ఎక్కువ తీసుకవెళ్తే అట్టి నగదు సీజ్ చేసి జిల్లా గ్రీవియెన్స్ కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందన్నారు.

ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందని ప్రజలు వాహనాల తనిఖీ సహకరించాలన్నారు. ఎస్పీ వెంట సి.ఐ లు కరుణాకర్, శ్రీనివాస్, ఎస్.ఐ లు పృథ్వీదర్ గౌడ్,అంజయ్య, రాజు ,జిల్లా పోలీస్ బలగాలు, కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

- 48వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్
- విజేత జట్టుకు ట్రోఫీ

గోదావరిఖని: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని రామగుండం 48వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజన్నల కుల సంఘం తరుపున ఆర్పిఎల్ రాజన్నల కులసంఘం క్రికెట్ ఫైనల్ మ్యాచ్ హౌరాహౌరీగా సాగింది. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు ఆదివారం ట్రోఫీని అందజేశారు. ముఖ్యఅతిథిగా ముగింపు కార్యక్రమానికి 48వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, రాజన్నల కుల సంఘం డైరెక్టర్లు, సభ్యులు హాజరై విజేత జట్టుకు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు పోటీ తత్వాన్ని పెంచుతాయని, స్నేహ పూర్వక వాతావరణాన్ని నెలకొల్పుతాయని అన్నారు. గెలుపు ఓటములను



ఒకే విధంగా తీసుకొని, గెలుపు స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో మొగిలి, సోమిని, రాజయ్య, జక్కుల తిరుపతి, మొగిలి, ఓదెలు, కడల సంపత్, ఓంకార్, రాజు, జక్కుల రాజేందర్, ఈశ్వర్, స్వామి, భరత్, ఐలయ్య, జక్కుల శ్రీనివాస్, మొగిలి నరేందర్, సోమిని మహేందర్, వెంకటేష్, శ్యాం, రవి, సంతు, వెంకటేష్ తదితరులున్నారు.

# హోలీతో కమ్యూనికేషన్

- డా.హిప్నో పద్మా కమలాకర్, బి.సరోజిని రామారావు

హైదరాబాద్: హోలీ పండుగ తో కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, బి.సరోజని రామారావు, జ్యోతి రాజా అన్నారు. ఇందిరా పార్క్ లో యోగా గురు బొబ్బిలి సరోజని రామారావు ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.రామారావు, డా.గీత, జ్యోతి రాజా, శోభా రాణి, పూర్ణ కుమారి, వాణిశ్రీ సుజాత, శ్రీలత, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్వరరావు, యశోద, ప్రకాష్, సరస్వతి, హిత,హరిత, రాజా నరసింహ, యోగా సాధకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హోలీ చుట్టూ ఉండే వారి పట్ల ప్రేమ, విశ్వాసం అవగాహన కలిగిస్తాయి న్నారు. తెలుపు రంగు దుస్తుల్ని ధరించడం వల్ల ఎండ తీవ్రతను తట్టుకొ గలరన్నారు. పైగా రంగుల పండగ వర్ణాలన్నీ దుస్తులపై కనిపిస్తే ఇంద్రధనుస్సులా అద్భుతంగా ఉంటుందన్నారు. అందుకే తెలుపు దుస్తులు ధరిస్తారని తెలిపారు. రంగులు అన్ని ఎమోషన్స్ ని తెలుపుతాయి న్నారు. ఆనందాలను, అనుబంధాలను కలిసి మెలిసి ఉండేలా చేస్తుందన్నారు. మరో హోలీ వరకూ ఈ మధురాను



భూతులను పదిలంగా ఉంచుకోండి. అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపుతుంది న్నారు . మూగ జీవాలు పై రంగులు వేయకూడదని చెప్పారు. ప్రకృతి సహజమైన రంగులతోనే హోలీని జరుపుకోవాలన్నారు.

# పండుగపూట విషాదం.. వార్ధా నదిలో నలుగురు యువకులు గల్లంతు

హైదరాబాద్ : పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. నదిలో స్నానానికి వెళ్లి నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఈ విషాదకర సంఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి వద్ద సోమవారం చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. హోలీఆడిన అనంతరం నలుగురు యువకులు వార్ధా నదిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. నలుగురు కూడా మండల కేంద్రంలోని నదిమాబాద్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# జాతీయ స్థాయికి అమరవీరుల స్థూపం.. హిస్టరీ టీవీ18 చానల్‌లో రాత్రి 8 గంటలకు ప్రత్యేక కథనం

హైదరాబాద్ సిటీబ్యూరో: ఉద్యమ నేత కేసీఆర్ నేతృత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఎన్నో అద్భుత నిర్మాణాలు చేపట్టింది. రాష్ట్రానికే కాకుండా యావత్తు దేశానికే గర్వకారణంగా నిలిచిన ఆ నిర్మాణాలపై ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ టీవీ చానళ్లు ప్రత్యేక కథనాలను ప్రసారం చేశాయి. అలాంటి విశిష్ఠమైన కట్టడాల్లో ఒకటైన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపంపై తాజాగా 'హిస్టరీ టీవీ18' చానల్ ప్రత్యేక కథనాన్ని ప్రసారం చేయనున్నది. సోమవారం రాత్రి 8 గంటలకు 'యే మేరా ఇండియా' కార్యక్రమంలో దీన్ని వీక్షించవచ్చు. తెలంగాణ బిడ్డల శౌర్యాన్ని, త్యాగాన్ని చాటిచెప్పే ఈ స్మారక స్థూపాన్ని గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన విషయం విదితమే. అమరవీరుల త్యాగాలు భవిష్యత్తు తరాలకు నిరంతరం స్ఫూర్తిని కలిగించేలా ఉండాలన్న ఆలోచనతో ప్రపంచ దేశాల్లోని పలు ఉక్కు నిర్మాణాలకు దీటుగా ఈ స్థూపాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 2.88 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మట్టిదీపం ఆకారంలో ఉండే ఈ స్థూపం ప్రపంచంలోనే అతిపెద్ద స్టెయిన్‌లెస్ స్టీల్ నిర్మాణంగా ప్రసిద్ధికెక్కింది. హైదరాబాద్ నడిబొడ్డున హుస్సేన్‌సాగర్ తీరంలో నిర్మితమైన ఈ అద్భుత స్థూపం విశేషాలను అందరూ వీక్షించాలంటూ 'హిస్టరీ టీవీ18' చానల్ ఇప్పటికే ప్రోమోలను విడుదల చేసింది.



ఎన్నో విశేషాలు

3.29 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ భవనంలో ఓ మ్యూజియంతోపాటు 100 మంది కూర్చునేందుకు వీలైన ఆడియో-విజువల్ హాలు, 650 మంది కూర్చునే విధంగా కన్వెన్షన్ సెంటర్, పర్యాటకుల కోసం ఓ రెస్టారెంట్, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. 350 కార్లు, 600 బైకులకు సరిపడా పార్కింగ్ సౌకర్యం ఉన్నది. హుస్సేన్‌సాగర్ అందాలతోపాటు బుద్ధ విగ్రహం, బిర్లా మందిర్, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం తదితర నిర్మాణాలను వీక్షించేకుందు వీలుగా టెర్రస్‌పై రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు.

# 20 లీటర్ల గుడుంబా స్వాధీనం కేసు నమోదు

గోవిందరావుపేట: 20 లీటర్ల ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థమైన గుడుంబాను కలిగి ఉన్న వ్యక్తిని ఆదివారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పసర ఎస్ఐ ఏ కమలాకర్ తెలిపారు.




ఎస్ ఐ కథనం ప్రకారం తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు రాంనాగర్ గ్రామం లో గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నారు అని సమాచారం రాగా ఆ గ్రామము లో తనిఖీ చేయగా ఆ గ్రామానికి చెందిన భూక్య అమర్ సింగ్ రాంనగర్ అను వ్యక్తి ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసి విక్రయిస్తుండటం తో అతడిని పట్టుకొని అతని నుండి 20 లీ గుడుంబాని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పసర ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# బీఆర్ఎస్ నేతలు నీచ రాజకీయాలు మానుకోవాలి

- రైతుల పట్ల బీఆర్ఎస్ ది ముసలి కన్నీరే..
- చీఫ్ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

పెద్దవంగర: బీఆర్ఎస్ నేతలు ఇకనైనా నీచ రాజకీయాలు మానుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రెడ్డికుంట తండాలో జాటోత్ నెహ్రూ నాయక్ ఇంట్లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా గమనిస్తున్నారని, రైతుల పట్ల బీఆర్ఎస్ నాయకులది ముసలి కన్నీరే అని విమర్శించారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కాల్వ కూడా తవ్విన దాఖలా లేవని దుయ్యబట్టారు. కమిషన్ల కు కక్కుర్తి పడి బీఆర్ఎస్ నాయకులు చెన్నూర్ రిజర్వాయర్ ప్రారంభించలేదన్నారు. మూడు సార్లు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 5 సంవత్సరాలు రాష్ట్ర మంత్రి పదవి అనుభవించిన ఎర్రబెల్లి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చేయలేదో రైతులకు చెప్పాలని డిమాండ్ చేసారు. ఇప్పుడు ఫోటోలకు ఫోజులిస్తూ, రైతుల కోసం ముసలి కన్నీరు కారవడం విడ్డురంగా ఉంది అని వాపోయారు. అధికారం పోయేసరికి బీఆర్ఎస్ నాయకుల మతి భ్రమించినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. గతంలో



బీఆర్ఎస్ రైతులకు నష్ట పరిహారం ఎంత అందించిందో తెలపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రాజెక్టుల్లో నీరు లేక, సాగుకు పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోతు న్నామని, నీరు అందించేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలను ప్రజలు నమ్మొద్దని, రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని త్వరలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేస్తుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల ఇంచార్జ్ విజయ్ పాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొడిసెట్టి సైదులు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రాష్ట్రం వేర్వేరు అడ్మిషన్లు.. 'స్టేట్' స్కూళ్లలో ఐదేండ్లు, సీబీఎస్ఈలో ఆరేండ్లు

హైదరాబాద్: ఒకే రాష్ట్రంలోని పాఠశాలల్లో ఒకటో తరగతి అడ్మిషన్ల వయసు విషయంలో రెం డు విధానాలు అమలవుతున్నాయి. స్టేట్ సిలబస్ స్కూళ్లకేమో ఐదేండ్లు, సీబీఎస్ఈ సిలబస్ స్కూళ్లలో ఆరేండ్లకు ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఇది 2024-25 విద్యా సంవత్సరంలో తమ పిల్లలను ఒకటో తరగతిలో చేర్చాలని చూస్తున్న తల్లిదండ్రులకు ఎదురవుతున్న సంకట స్థితి. ఎన్ఈపీలో భాగంగా 5o3o3o4 విద్యా విధానాన్ని కేంద్రం ప్రతిపాదించింది. దీంతో పూర్వ ప్రాథమిక విద్య లో పీ1, పీ2, పీ3, ఒకటి, రెండు తరగతు లు చేరాయి. ఈ నేపథ్యంలోనే ఒకటో తరగతి ప్రవేశాలకు ఆరేండ్లుగా కేంద్రం నిర్దేశించింది. సీబీఎస్ఈకి అనుబంధంగా గల కేం ద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ, ఇతర ప్రైవేట్ పాఠశాలలు ఒకటో తరగతిలో చేరేందుకు ఆరేండ్లు ఉండాలన్న నిబంధనను పాటిస్తున్నాయి. ఈ ఏడాది జూబ్లీహిల్స్‌లోని ఓ సీబీఎస్ఈ పాఠశాల ఎల్‌కేజీలో 160 మంది విద్యార్థులను చేర్చుకున్నది. తీరా కేంద్రం హెచ్చరికలతో ఆయా విద్యార్థులను నర్సరీలోకి మార్చింది. విడుదలకానున్న 5 వేల కోట్ల నిధులు ఎన్ఈపీ అమలు చేస్తే కేంద్రం రూ.5 వేల కోట్ల వరకు నిధులను రాష్ట్రానికి విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. ఎన్ఈపీ సహా ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ, ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ (ఈసీఈ) సహా కా ర్యక్రమాల అమలుతో ఆయా నిధులు వచ్చే అవకాశం ఉన్నదని అధికారులు పే ర్కొంటున్నారు. రాష్ట్రంలో ఎన్ఈపీ అమలుపై అధ్యయనానికి గతంలోనే విద్యాశాఖ నలుగురితో కమిటీని నియమించగా, రా ష్ట్రంలో ఒకటో తరగతి ప్రవేశాలకు ఆరేం డ్లు ఉండాలని సిఫారసు చేసింది.

8 రాష్ట్రాల్లో అమలుకాని ఎన్ఈపీ దేశంలో తెలంగాణ సహా 8 రాష్ట్రాలు ఎన్ఈపీని అమలు చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే ఆరేండ్లకు ప్రవేశాలు కల్పించేందుకు చొరవ తీసుకోవాలని ఇటీవలే కేంద్రం అన్ని రాష్ట్రాలకు లేఖలు రాసింది. ఏడాదికాలంగా కేంద్రం లేఖలు రాస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్రంలో ఆరేండ్ల వయో పరిమితిని అమలు చేయాలంటే రెండు జీవోలను సవరించాల్సి ఉంటుంది. జీవో-5, జీవో-20 ప్రకారం ఐదేండ్లుగా నిర్ధారించారు.

# ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు..!

ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి న్యూయార్క్ అటార్నీ జనరల్ చర్యలు మొదలుపెట్టారు. ఓ మోసం కేసులో 355 మిలియన్ డాలర్లు, దానిపై వడ్డీని చెల్లించాలని ఆయన్ను, ఆయన కుమారులు జూనియర్ ట్రంప్, ఎరిక్ ట్రంప్, ట్రంప్ ఆర్గనైజేషన్‌ను న్యూయార్క్ న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఈ మొత్తం 454 మిలియన్ డాలర్లకు చేరింది. చెల్లింపుల కోసం ట్రంప్ ఇప్పటి వరకు ఎలాంటి యత్నం చేయకపోవడంతో అటార్నీ జనరల్ తదుపరి చర్యలు చేపట్టారు. ఉత్తర మాన్‌హట్టన్‌లోని ఆయన ప్రైవేటు ఎస్టేట్ సెవన్ స్ప్రింగ్స్, గోల్ఫ్ కోర్సు స్వాధీనం చేసుకునే అవకాశాలున్నాయి. ఆస్తుల విలువపై ఏళ్ల తరబడి అసత్యాలు చెప్పి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారని న్యూయార్క్ న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు ఓడిపోతే కచ్చితంగా అపరాధ రుసుం చెల్లించేలా గ్యారెంటీ మొత్తాన్ని ఇచ్చి తీరాలని వెల్లడించింది. మరోవైపు ఇది రాజ్యాంగ విరుద్ధమని ట్రంప్ అంటున్నారు.

సెవన్ స్ప్రింగ్స్ ఎస్టేట్ దాదాపు 230 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిని 1919లో నిర్మించారు. ట్రంప్ ఆర్గనైజేషన్ 7.5 మిలియన్ డాలర్లుకు 1996లో కొనుగోలు చేసింది. దీనిని సమూలంగా మార్చాలని ట్రంప్ భావించినా ఆ ప్రణాళిక అమలు కాలేదు. ఆయన కుటుంబం తరచూ ఈ ఎస్టేట్‌కు వచ్చివెళుతుంటుంది. ఆయన గోల్ఫ్ కోర్స్‌లో



75,000 చదరపుటడుగుల క్లబ్ హౌస్ ఉంది. దీనిని 1922లో ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు కేసుల్లో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్‌కు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.692.4 కోట్లు) అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల జరిమానా పడింది.

# ఈ-కామర్స్ సైట్లలోనూ ఎన్నికల హడావుడి

దిల్లీ: దేశవ్యాప్తంగా ఎన్నికల సందడి నెలకొంది. పార్టీలు అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. కార్యకర్తలు, నాయకులు సభలు, సమావేశాల్లో నిమగ్నమయ్యారు.

అయితే, ఈ హడావుడి ఇప్పుడు ఈ-కామర్స్ సైట్లలోనూ కనిపిస్తోంది. భాజపా కమలం బ్యాడ్జ్‌లు, ఆప్ లోగోతో గడియారాలు, కాంగ్రెస్ కండువాలు.. ఇలా ఎలెక్షన్ థీమ్‌తో వివిధ రకాల వస్తువులు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ-కామర్స్ సైట్లలోని సెర్చ్ బార్‌లో రాజకీయ పార్టీ పేరు ఎంటర్ చేస్తే చాలు జెండాలు, లాకెట్లు, పెన్నులు, కండువాలు.. ఇలా రకరకాల వస్తువులు తెరపై దర్శనమిస్తున్నాయి. వాస్తవానికి ఈ ట్రెండ్ 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ప్రారంభమైంది. కానీ, 2020 కరోనా సంక్షోభం కావడంతో ఆదరణ తగ్గింది. కాని ఇప్పుడు ఈ-కామర్స్ సైట్లకు ఆదరణ పెరిగిన నేపథ్యంలో ఈసారి తాకిడి మరింత ఎక్కువగా ఉంది. అన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నప్పుడు వీటిని మాత్రం ఎందుకు విక్రయించొద్దనే ఉద్దేశంతోనే విక్రేతలు ఎలక్షన్ ఆధారిత వస్తువులను సైతం తమ సైట్లలో అందుబాటులో ఉంచుతున్నారని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

కొన్ని పార్టీలు సొంతంగా వెబ్‌సైట్లను ప్రారంభించి పలు రకాల వస్తువులను విక్రయిస్తుండడం గమనార్హం. ఇటీవలే నమో మర్చండైజ్ వెబ్‌సైట్ ప్రారంభమైంది. అందులో టీ-షర్టులు, పుస్తకాలు, బ్యాడ్జ్‌లు, రిస్ట్‌బ్యాండ్‌లు, కీచైన్లు, స్టిక్కర్లు, టోపీలు, పెన్నులు ఇలా రకరకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయి. 'మోదీ కా పరివార్', 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్', 'మోదీ కీ గ్యారంటీ'.. ఇలా వివిధ రకాల నినాదాలతో వాటిని రూపొందించారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వస్తువులను గత కొంతకాలంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో ఉంచుతున్నామని ఓ విక్రేత తెలిపారు. కానీ, లోక్‌సభ ఎన్నికల



నేపథ్యంలో వాటికి ఇప్పుడు డిమాండ్ పెరిగిందన్నారు. భాజపా, కాంగ్రెస్‌కు సంబంధించిన వస్తువులకు భారీ గిరాకీ ఉందని వెల్లడించారు. ఈసారి ప్రాంతీయ పార్టీల వస్తువులకు సైతం డిమాండ్ పెరిగిందని మరో సెల్లర్ తెలిపారు. సమాజ్‌వాదీ పార్టీ లోగోతో కీచైన్‌లు, టీఎంసీ ఏసీ అడాప్టర్ నైట్ ల్యాంప్‌లు, సీపీఎం బానెట్ జెండాలకు ఆర్డర్లు వస్తున్నాయని చెప్పారు.

మరోవైపు ఒకప్పుడు దుకాణాల్లో మాత్రమే ఎలక్షన్లకు సంబంధించిన వస్తువులను విక్రయించిన వ్యాపారులు.. నెమ్మదిగా ఆన్‌లైన్ వైపు మళ్లుతున్నారు. గత దశాబ్దకాలంగా పరిస్థితి పూర్తిగా మారిందని.. ఆన్‌లైన్ ప్రచారానికి ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో వస్తువులనూ ఆ వేదికగా అందుబాటులో ఉంచాల్సివస్తోందని వివరించారు. ఈనేపథ్యంలో ఆయా వస్తువులను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై విక్రయిస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఎయిర్‌టెల్ కొత్త ఆఫర్.. ఎమర్జెన్సీలో వ్యాలిడిటీ లోన్!

ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ మరో కొత్త ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఇప్పటికే తమ కస్టమర్లకు డేటాను అప్పుగా ఇస్తున్న ఈ సంస్థ తాజాగా వ్యాలిడిటీ లోన్‌ను ప్రవేశపెట్టింది.

యాక్టివ్‌గా ఉన్న ప్లాన్ గడువు ముగిసిన వెంటనే అత్యవసరంగా దీన్ని యూజర్లకు అందిస్తుంది. కేవలం ప్రీపెయిడ్ కస్టమర్లకు మాత్రమే ఇది అందుబాటులో ఉంది. ఎమర్జెన్సీ వ్యాలిడిటీ లోన్‌లో భాగంగా యూజర్లు 1.5జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్ సదుపాయాన్ని పొందొచ్చు. దీని వ్యాలిడిటీ ఒకరోజు మాత్రమే. బేస్ ప్లాన్ కాలపరిమితి ముగిసిన వెంటనే రీఛార్జ్ చేసుకోలేని వారికి అత్యవసర సమయంలో ఇదెంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఐవీఆర్ ప్రీకాల్ అనౌన్స్‌మెంట్ లేదా యూఎస్ఎస్‌డీ కోడ్ ౹567౹2ట డయల్ చేసి వ్యాలిడిటీ లోన్‌ను పొందొచ్చు.

లేదా గడువు ముగియగానే సీఎల్ఐ 56323 నుంచి వచ్చే మెసేజ్‌కు '1'తో రిప్లయ్ ఇచ్చి కూడా లోన్ కోసం అభ్యర్థించొచ్చు.

ఈ లోన్‌ను ఎయిర్‌టెల్ తర్వాత రీఛార్జ్ నుంచి రికవర్ చేసుకుంటుంది. కొత్త ప్లాన్‌లో ఒక రోజు గడువును తగ్గించడం ద్వారా రికవరీని




చేపడుతుంది. రూ.115 నుంచి మొదలుకొని రూ.3,359 వరకు వివిధ రీఛార్జ్ ప్లాన్‌లలో ఈ వ్యాలిడిటీ లోన్ ఫెసిలిటీ ఉంటుంది. లోన్ తీసుకున్న తర్వాత దాన్ని రికవర్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకోకపోతే.. మరోసారి వ్యాలిడిటీ లోన్ తీసుకోవడానికి వీలుండదు. ప్రస్తుతం ఈ ఆఫర్ ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, కేరళ సర్వీసు ఏరియాలో మాత్రమే అందుబాటులో ఉంది.

# నివాసిత భవనం లక్ష్యంగా ఇజ్రాయిల్ వైమానిక దాడి.. 11 మంది మృతి

టెల్ అవీవ్ : గాజాపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నాయి. గురువారం అర్ధరాత్రి గాజా నగరంలోని వాయువ్య ప్రాంతంలోని ఓ నివాస భవనం లక్ష్యంగా ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేపట్టింది.

ఈ దాడుల్లో 11 మంది మరణించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. అల్-షిఫాపై ఇజ్రాయిల్ చేపడుతున్న అమానుష దాడి ఐదోరోజుకి చేరుకుంది. ఆస్పత్రి నుండి రోగులను తరలించడం ఇబ్బందికరంగా మారిందని అధికారులు తెలిపారు. వందలాది రోగులు, వైద్యసిబ్బందిని ఆస్పత్రిని వదిలి వెళ్లాల్సిందిగా ఇజ్రాయిల్ సైన్యం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. అల్-షిఫా ఆస్పత్రి లోపలికి వెళ్లడం కష్టతరంగా ఉందని సివిల్ డిఫెన్స్ సిబ్బంది ప్రకటించింది. ఇప్పటికీ పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని పేర్కొంది. పలువురు



శిథిలాల కింద చిక్కుకుని ఉన్నారని అన్నారు.

# భారత్‌లో ఏఐ భవితవ్యంపై నీలినీడలు


## వెంటాడుతున్న నిధుల సమస్య

భారత్‌లో ఏఐ భవితవ్యంపై నీలినీడలు పరచుకున్నాయని ఇక్కడ సొంత ఏఐ కంపెనీని ప్రారంభించాలని ప్రయత్నిస్తున్న గూగుల్ మాజీ ఉద్యోగి గౌరవ్ అగర్వాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

పలు టెక్ కంపెనీలు, టెక్ నిపుణులు, స్టార్టప్ గురువులు, వెంచర్ క్యాపిటలిస్టులు, పరిశ్రమ వ్యక్తులు భారత్‌లో ఏఐ విప్లవంలో భాగస్వాములయ్యేందుకు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో గౌరవ్ అగర్వాల్ వ్యాఖ్యలు కలకలం రేపాయి.

గౌరవ్ భారత్‌లో సొంత ఏఐ కంపెనీ అనానాస్ ల్యాబ్స్‌ను లాంఛ్ చేసేందుకు కసరత్తు సాగిస్తున్నారు. భారత్‌లో ఏఐ ప్రస్థానం ఏమంత సులభం కాదని గౌరవ్ ట్వీట్ సంకేతాలు పంపుతోంది. భారత్‌లో ఏఐ రీసెర్చ్ కంపెనీ ప్రారంభించేందుకు గూగుల్‌ను వీడిన ఏడు నెలలవుతోందని పలు కారణాలతో తన సాహసాన్ని కుదించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేశారు. ఏఐ రేస్‌లో అమెరికా, చైనాను అందుకోవడానికి భారత్ ఎదుట భారీ సవాళ్లున్నాయని గౌరవ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు.

ఓ దశలో భారత్‌లో ఏఐ భవిష్యత్ అంధకారమేనని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌లో ఏఐ కంపెనీని స్థాపించేందుకు గత ఏడాది ఆగస్ట్‌లో



గూగుల్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తనకు ఎదురైన అనుభవాలను గౌరవ్ వివరించారు. నిధుల సమస్యతో పాటు పలు అంశాలు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. మార్కెట్‌లో నిధులు పుష్కలంగా ఉన్నా ఓపెన్‌ఏఐ సహా ఇతర సిలికాన్ వ్యాలీ కంపెనీల తరహాలో డీప్ ఏఐ వర్క్ చేపట్టే కంపెనీల్లో పెట్టుబడి పెట్టేందుకు ఏ ఒక్కరూ ఆసక్తి చూపడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెరికన్ కంపెనీలు సృష్టించిన ఎల్ఎల్ఎం (లార్జ్ లాంగ్వేజ్ మోడల్)పై ఓ లేబుల్ వేసే కంపెనీల్లోకి మాత్రం నిధుల ప్రవాహం వెల్లువెత్తుతోందని గౌరవ్ పెదవివిరిచారు.

# అమెరికాలో భారతీయ విద్యార్థులకు కీలక సూచనలు

అగ్ర రాజ్యం అమెరికాలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు భారతీయుల్ని కలవరపెడుతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు భారత సంతతికి చెందిన తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. మరీ ముఖ్యంగా దుండగుల చేతిలో విద్యార్థులు బలైపోతున్నారు. మంచి భవిష్యత్ ఉంటుందని అమెరికాకు పంపిస్తుంటే.. కన్న తల్లిదండ్రులకు మాత్రం దు:ఖం కలిగిస్తున్నారు. ఇటీవలే ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన 20 ఏళ్ల అభిజిత్ ప్రాణాలు కోల్పోగా.. తాజాగా హైదరాబాద్‌కు చెందిన మరో విద్యార్థి కిడ్నాపర్ల చెరలో ఉన్నాడు. ఈ స్టూడెంట్ ఆచూకీ ఇంకా లభించలేదు. మరోవైపు తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో పెప్సీకో మాజీ సీఈఓ ఇంద్రానూయీ.. భారతీయ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అమెరికాలో వెలుగుచూస్తున్న భారతీయ, భారత మూలాలున్న విద్యార్థుల మరణాలు, అదృశ్యం ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పెప్సీకో మాజీ సీఈవో ఇంద్రానూయీ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక చట్టాలను గౌరవిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆమె మాట్లాడిన వీడియోను న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం 'ఎక్స్' ట్విట్టర్‌లో పోస్టు చేసింది.

ఇటీవల కొందరు విద్యార్థులు ఎదుర్కొన్న దురదృష్టకర పరిస్థితుల గురించి విన్నానని.. అందుకే మీతో మాట్లాడేందుకు ఈ వీడియో రికార్డు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండటం ముఖ్యమని.. చట్టానికి లోబడి ఉండాలని తెలిపారు. రాత్రి పూట చీకటి ప్రదేశాలకు ఒంటరిగా వెళ్లొద్దన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని దయచేసి అతిగా మద్యం సేవించొద్దని కోరారు. ఇవన్నీ విపత్తుకు దారితీసే అంశాలని కుటుంబాలకు దూరంగా అమెరికాకు వచ్చిన కొత్తలో స్నేహితులు, కొత్త అలవాట్ల వంటివాటిపై జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు ఇంద్రానూయీ సూచించారు.



భారతీయ విద్యార్థులు కఠోర శ్రమ, విజయానికి చిరునామాలు అని ఆమె గుర్తుచేశారు. అదే సమయంలో కొందరు డ్రగ్స్‌కు బానిసలవుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని.. అవి ప్రాణాంతకం. మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు కెరీర్ అవకాశాలను దెబ్బతీస్తాయని తెలిపారు. అలాగే మీ వీసా స్టేటస్ గురించి తెలుసుకోవాలని సూచించారు. అలాగే పార్ట్‌టైం ఉద్యోగం విషయంలో కూడా దానికున్న చట్టబద్ధతను అర్థం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యాసంస్థల పట్ల కూడా అవగాహనతో ఉండాలని, స్కామ్‌లు, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆమె హెచ్చరించారు.

తాజాగా అమెరికాలో చదువుతున్న హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ మహ్మద్ అనే విద్యార్థి మార్చి 7వ తేదీ నుంచి అదృశ్యమయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చిందని అబ్దుల్ తండ్రి సలీం తెలిపారు. అడిగిన మొత్తం ఇవ్వకపోతే కుమారుడి కిడ్నీ విక్రయిస్తామని హెచ్చరించినట్లు చెప్పారు. ఈ ఘటనపై అమెరికా పోలీసులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కిడ్నాపర్ల కోసం గాలిస్తున్నారు.

# ఒడిదుడుకుల మార్కెట్‌లో నిపుణుల సూచనలు

స్టాక్ మార్కెట్ అంటేనే ఒడిదుడుకుల సహజం. పెట్టుబడి పెట్టిన స్టాక్‌లకు సంబంధించి, సెబీ, ఆర్‌బీఐ, ప్రభుత్వం.. తీసుకునే నిర్ణయాలకు సంబంధించి చిన్న వార్త వచ్చినా దానికి ప్రతికూలంగానో, అనుకూలంగానో మార్కెట్లు స్పందిస్తుంటాయి. ఒక్క రోజులోనే మదుపరుల సంపద కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఆవిరవుతుంది.. మరోరోజు తిరిగి గరిష్ఠ స్థాయికి చేరుతుంది. మార్కెట్‌లో నిత్యం పెరిగే స్టాక్‌లు ఉండవు. ఎంత మంచి ఫండమెంటల్స్ ఉన్న కంపెనీ షేర్ అయినాసరే ఎప్పుడోఒకప్పుడు పడిపోవాల్సిందే.

ఇటీవల మధ్య, చిన్న స్థాయి షేర్ల ధరలు బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని, ఇవి ఏమాత్రం సహేతుకంగా కనిపించడం లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ అభిప్రాయం వ్యక్తం చేసింది. చిన్న మదుపరులు పెట్టుబడులు పెట్టే ముందు కాస్త అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. ఈ నేపథ్యంలో పెట్టుబడుల విషయంలో అనుసరించాల్సిన మార్గాలేమిటో నిపుణులు తెలియజేస్తున్నారు.

**ఆందోళనతో నష్టాలు..**

మార్కెట్ ఎప్పుడూ స్థిరంగా ఉండదు. అస్థిర మార్కెట్‌లో ఎన్నో భయాందోళనలు ఉంటాయి. వదంతులు వస్తుంటాయి. వీటన్నింటి ఆధారంగా పెట్టుబడి నిర్ణయం తీసుకోవడం మంచిది కాదు. ఆందోళనలకు గురిచేసే విశ్లేషణలు, సలహాలతో చాలామంది తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం, నష్టపోవడం చూస్తూనే ఉంటారు. మార్కెట్లు తిరిగి కోలుకున్నప్పుడు రాబడి ఆర్జించే అవకాశాలు కోల్పోతారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలాంటివి మీ దగ్గరున్న నగదు నిల్వల విలువను తగ్గిస్తాయి. పెట్టుబడుల రూపంలో ఉన్నప్పుడే మంచి ఫలితాలు రాబట్టుకోగలం. పెట్టుబడుల విలువ తగ్గిపోగానే ఆందోళన చెందడం కాదు. మీరు తెలుసుకుంటున్న సమాచారం ఎంత మేరకు సరైనదో చూసుకోండి. మార్కెట్లు పడిపోతున్నప్పుడు పెట్టుబడుల విలువ తగ్గడం సహజమేననే వాస్తవాన్ని అంగీకరించాలి. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు వేసుకోవాలి.



**దీర్ఘకాలంలో అధిక రాబడి**

దీర్ఘకాల లక్ష్యాలతో మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అధికమొత్తంలో రాబడి అందుతుంది. చాలా మంది మొదట లాంగ్‌టర్మ్ కోసమనే మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తారు. కానీ ఇతర కారణాల వల్ల స్వల్పకాలంలోనే ఆ మొత్తాన్ని ఉపసంహరించుకుంటారు. దాంతో నష్టమే కలుగుతుంది. పెట్టుబడులు ఎప్పుడూ ఏదో ఒక ఆర్థిక లక్ష్యానికి అనుగుణంగా ఉండాలి. వాటిని సాధించే వరకూ మదుపు సాగుతూనే ఉండాలి. మధ్యలోనే వదిలేయొద్దు.

నష్టాన్ని పరిమితం చేసేలా..

మార్కెట్‌లో నష్టం రావడం సాధారణం. అలాఅని తీవ్ర నష్టాల్లోకి వెళ్లే వరకు పెట్టుబడులను కొనసాగించకూడదు. ఫలానా నష్టం వరకు భరించేలా స్టాప్‌లాస్‌ను ఉంచుకోవాలి. నష్టభయాన్ని పరిమితం చేసుకునేందుకు ప్రయత్నించాలి. పెట్టుబడులు ఒకే చోట కాకుండా.. పలు పథకాలకు కేటాయించాలి. నష్టభయం అధికంగా ఉంటూ, ఎక్కువ రాబడినిచ్చే పథకాల్లో కొంత, సురక్షిత పథకాల్లో కొంత మొత్తం మదుపు చేయాలి. ఈక్విటీ ఆధారిత పెట్టుబడులే కాకుండా, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ల వంటి స్థిరాదాయ పథకాలనూ ఎంచుకోవాలి.

మార్కెట్ పతనం మంచి అవకాశం


మంచి యాజమాన్యం, పనితీరు బాగున్న సంస్థల షేర్లు పతనం సమయంలో అందుబాటు ధరలోకి వస్తాయి.

# మద్యం తాగితే ఈ బైక్ స్టార్ట్ కాదు.. అదిరిపోయే బండి తయారు చేసిన విద్యార్థులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ విద్యార్థుల విజయాలకు ప్రపంచం సెల్యూట్ చేసింది. అధునాతన టెక్నాలజీ ఎలక్ట్రిక్ బైక్‌ను అభివృద్ధి చేశారు.

రైడర్ తాగి ఉంటే ఈ బైక్ స్టార్ట్ కాదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 60 కి.మీ మైలేజ్ ఇవ్వగల ఈ బైక్‌లో ఎమర్జెన్సీ ఫీచర్లు, హిల్ అసిస్ట్ సహా అనేక అధునాతన ఫీచర్లు ఉన్నాయి.

ప్రయాగ్‌రాజ్ భారతదేశంలోని స్టార్టప్ కంపెనీలు, టెక్నాలజీ కాలేజీల విద్యార్థులు ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రతిరోజూ పరిశోధనలు చేస్తూ కొత్త ఆశ్చర్యాలను ఇస్తూనే ఉన్నారు. ఇప్పుడు మోతీలాల్ నెహ్రూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజనీర్స్ విద్యార్థులు సంయుక్తంగా అధునాతన సాంకేతికత గరిష్ట భద్రతతో కూడిన ఎలక్ట్రిక్ బైక్‌ను అభివృద్ధి చేశారు. మీరు తాగితే ఈ ఎలక్ట్రిక్ బైక్ స్టార్ట్ కాదు. అంతే కాదు, స్టార్ట్ చేసిన తర్వాత, మీరు మద్యం సేవించినా ఈ బైక్ ఆటోమేటిక్‌గా ఆఫ్ అవుతుంది.



అలహాబాద్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ మరియు సొసైటీ ఆఫ్ ఆటో ఇంజనీర్స్ సాధించిన విజయాలను భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచం ప్రశంసించింది. ఈ బైక్‌లో ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఆల్కహాల్ డిటెక్టర్ సెన్సార్‌ను అమర్చారు. ఈ సెన్సార్ ఆల్కహాల్‌ను వెంటనే గుర్తిస్తుంది.

# బాయ్‌ఫ్రెండ్‌ను రహస్యంగా పెళ్లిచేసుకున్న తాప్సీ..?

సౌత్, నార్త్ ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సొట్టబుగ్గల సుందరి తాప్సీ పన్ను . బాలీవుడ్‌లో కథానాయిక ప్రాధాన్యం ఉన్న పాత్రలకు ముందు వరుసలో ఉంటుంది.

తెర బయట సైతం ధైర్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తుంటుందన్న పేరుంది ఆమెకు. కాగా, తాజాగా ఈ పంజాబీ భామ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తోంది. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్, డెన్మార్క్ బ్యాడ్మింటన్ ఆటగాడు మాథియాస్ బో ను రహస్యంగా పెళ్లాడినట్లు సమాచారం . మార్చి 23న ఉదయ్‌పూర్‌లో ఈ ప్రేమ జంట వివాహబంధంతో ఒక్కటైనట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మార్చి 20న ప్రీ వెడ్డింగ్ వేడుకలు జరిగినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు మాత్రమే వీరి వివాహానికి హాజరైనట్లు సమాచారం. త్వరలో ముంబైలో తమ స్నేహితులకు గ్రాండ్‌గా పార్టీ ఇవ్వనున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తాప్సీకి అత్యంత సన్నిహితులు షేర్ చేసిన ఫొటోలు వీరి పెళ్లి వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. తాప్సీ బెస్ట్ ఫ్రెండ్, ప్రొడ్యూసర్ కనిక, బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ వివాహానికి హాజరైనట్లు తెలుస్తోంది. వారు షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు పెళ్లి విషయంపై తాప్సీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు.



కాగా, మాథియాస్ బోతో తన ప్రేమ గురించి తాప్సీ ఇటీవలే బయట పెట్టిన విషయం తెలిసిందే. దాదాపు పదేళ్ల నుంచి మాథియాస్ బోతో ప్రేమలో ఉన్నానని చెప్పింది. 'దక్షిణాది నుంచి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన తొలినాళ్లలోనే అతడితో పరిచయమైంది. ఇన్నేళ్ల కాలంలో మా బంధం మరింతగా బలపడుతూ వచ్చింది. అయితే మా ప్రేమ వ్యవహారం గురించి ఇప్పటివరకు నేను ఎక్కడా మాట్లాడలేదు. ప్రేమ, పెళ్లి విషయంలో నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. మాథియాస్ బోతో నేను చాలా సంతోషంగా ఉన్నా. బ్రేకప్ చెప్పేసి మరో బంధంలో అడుగుపెట్టాలనే ఆలోచన ఏ రోజూ రాలేదు' అని చెప్పుకొచ్చింది తాప్సీ.

మరోవైపు షారుఖ్‌ఖాన్‌తో జోడీగా తాప్సీ నటించిన 'డంకీ' చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తాప్సీ నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఈ సక్సెస్ జోష్‌లో తదుపరి సినిమాల కోసం సన్నద్ధమవుతున్నది తాప్సీ. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో నాలుగు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# ప్రతిరోజూ ఆ ఎగ్జైట్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్ చేశాం: హీరో సూర్య

'కంగువ' నా కెరీర్‌లోని గొప్ప సినిమాల్లో ఒకటి. ఈ సినిమాలో నటించే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు తమిళ అగ్రహీరో సూర్య.

ప్రతిష్టాత్మకంగా ఆయన నటించిన 'కంగువ' మూవీ త్వరలో విడుదల కానుంది. భారీ పిరియాడికల్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ తెరకెక్కించిన ఈ చిత్రంలో దిశాపటానీ, బాబీ డియోల్ కీలక పాత్రధారులు. స్టూడియోగ్రీన్, యూవీ క్రియేషన్స్ పతాకాలపై జ్ఞానవేల్‌రాజా, వంశీ, ప్రమోద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పదిభాషల్లో విడుదల కానున్న ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని త్రీడీలోనూ విడుదల చేయనున్నారు.



తాజాగా ముంబైలో ఈ చిత్రం గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్ జరిగింది. సూర్యతోపాటు చిత్రబృందం కూడా పాల్గొన్నారు. సూర్య మాట్లాడుతూ 'పాతికేళ్ల అనుభవం తర్వాత ఒక సినిమాకు ఎట్మెగ్జైట్ అయి వర్క్ చేయడం సులువుకాదు. 'కంగువ'కు 150రోజులకు పైగా చేసిన షూట్‌లో ప్రతిరోజూ ఆ ఎగ్జైట్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్ చేశాం.మన కోరికను యూనివర్స్ విని అది జరిగేలా చేస్తుందని నమ్ముతాను. అదే 'కంగువ'. ఇలాంటి ప్రాజెక్ట్ చేయాలని కలలుగన్న నిర్మాతలకూ, గొప్ప కథ రాసిన దర్శకుడుకీ, అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించిన వెట్రికీ, గుర్తుండిపోయే సంగీతాన్నిచ్చిన దేవిశ్రీకీ థ్యాంక్స్ చెప్పుకుంటున్నా' అని చెప్పారు.

# అదికూడా తప్పంటే ఎలా? చాలా బాధగా ఉంది: ఆదాశర్మ

ఆదాశర్మ ఎంత మంచి నటో 'ది కేరళ స్టోరీ' చూస్తే అర్థమవుతుంది. తెలుగులో ఆమె స్థాయి తగ్గ పాత్రలు ఆమెకు రాలేదనే చెప్పాలి. కేరక్టర్‌కోసం ఎంతటి సాహసానికైనా వెనుకాడని నటి ఆదాశర్మ.

ఆమె నటించిన 'బస్తర్' చిత్రం ఈ నెల 15న విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే.. ఆ ఆనందం మాత్రం ఆమెకు లేదట. కారణం కొందరు నెటిజన్స్. ఈ సినిమా ఒప్పుకున్న దగ్గర్నుంచీ ఆమెపై ట్రోలింగ్ మొదలైందట. వ్యక్తిగత సాంఘిక మాధ్యమంలో ఆమె ఏ పోస్ట్ పెట్టుకున్నా కామెట్స్ మాత్రం 'బస్తర్' చిత్రాన్ని ఉద్దేశించే ఉంటున్నాయని అసహనం వ్యక్తం చేసింది ఆదాశర్మ.




'కథల ఎంపిక పూర్తిగా నా వ్యక్తిగతం. నాకు నచ్చిన కథ అంగీకరిస్తా. అదికూడా తప్పంటే ఎలా? 'ది కేరళ స్టోరీ' టైమ్‌లో కూడా ఇలాగే మాట్లాడారు. అసభ్యంగా పోస్టులు పెట్టారు. చాలా బాధేసింది. స్వతంత్ర్యభారతదేశంలో నచ్చిన కథలతో సినిమా తీసుకునే హక్కు మాకు లేదా? అసలు ఈ సినిమాలో నేను నటిస్తున్నానని అధికారిక ప్రకటన రాకముందే నాపై ట్రోల్స్ మొదలయ్యాయి. సినిమా విడుదలయ్యాక ట్రోల్స్ ఎక్కువైపోయాయి. నేను పువ్వుల ఫొటో పెట్టినా దానికి ఇబ్బందికరమైన కామెంట్స్ చేస్తున్నారు. కొందరైతే ఒకడుగు ముందుకేసి 'వేశ్య' లాంటి పదాలు కూడా వాడుతున్నారు. చాలా బాధగా ఉంది.' అంటూ వాపోయింది ఆ దాశర్మ. అసలు 'బస్తర్'లో ఏముంది? అనే విషయానికొస్తే.. ఇది నక్సల్ నేపథ్యంలో సాగే సినిమా. 'ది నక్సల్ స్టోరి' అనేది ఉపశీర్షిక. సమాజంలోని పలు వివాదాస్పద అంశాలతో దర్శకులు సుదీప్తోసేన్ చిత్రాన్ని తెరకెక్కించారు.

# ఎట్టకేలకు ముగింపుదశకు గేమ్‌చేంజర్ షూటింగ్

ఏళ్ల తరబడి చిత్రీకరణ జరుపుకుంటున్న 'గేమ్‌చేంజర్' సినిమా షూటింగ్ ముగింపుదశకు చేరుకున్నట్టు తెలుస్తున్నది. రీసెంట్‌గా వైజాగ్‌లో కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసిన దర్శకుడు శంకర్, హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌కి తెరలేపారు.

హైదరాబాద్ ఏవీఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ షెడ్యూల్‌లోని కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు శంకర్. ప్రధానతారాగణం ఈ షెడ్యూల్‌లో పాల్గొననున్నారట.

మే వరకూ జరిగే ఈ షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తవుతుందని యూనిట్‌వర్గాల సమాచారం. ఈ సినిమా విడుదల తేదీని కూడా మే నెలలోనే నిర్మాత దిల్‌రాజు ప్రకటించనున్నారట. పోస్ట్‌ప్రొడక్షన్‌కు శంకర్ ఎక్కువ సమయం తీసుకుంటారన్న విషయం తెలిసిందే. జనవరిలో చిరంజీవి 'విశ్వంభర' విడుదల తేదీ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో 'గేమ్‌చేంజర్' డిసెంబర్లో విడుదల కావొచ్చనేది ఫిల్మ్‌వర్గాల టాక్.



రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో అంజలి, శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: తమన్.

# సూపర్ ఫాస్ట్ గా దేవర షూట్

ఆ మధ్య దేవర షూటింగ్ అనుకున్నట్లుగా జరగట్లేదు.. ఎన్టీఆర్ ఎందుకో దీనిపై కాన్సన్ట్రేట్ చేయట్లేదనే కంప్లైంట్స్ ఎక్కువగా వచ్చాయి. మరి ఇప్పుడు దేవర పరిస్థితేంటి..? షూటింగ్ జరుగుతుందా..? బ్రేక్ ఇచ్చారా..? అసలు కొరటాల, ఎన్టీఆర్ ఎంతవరకు వచ్చింది..? వీటికి ఆన్సర్ వచ్చేసింది.. ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు పండగ లాంటి కబురు చెప్పారు మేకర్స్. దేవర షూటింగ్ కొన్ని రోజులుగా నాన్ స్టాప్‌గా జరుగుతుంది. ఆ మధ్య డిసెంబర్ టూ ఫిబ్రవరి మధ్య చాలా తక్కువ రోజులు మాత్రమే షూటింగ్ చేసారు. ఆ మధ్య దేవర షూటింగ్ అనుకున్నట్లుగా జరగట్లేదు.. ఎన్టీఆర్ ఎందుకో దీనిపై కాన్సన్ట్రేట్ చేయట్లేదనే కంప్లైంట్స్ ఎక్కువగా వచ్చాయి. మరి ఇప్పుడు దేవర పరిస్థితేంటి..? షూటింగ్ జరుగుతుందా..? బ్రేక్ ఇచ్చారా..? అసలు కొరటాల, ఎన్టీఆర్ ఎంతవరకు వచ్చింది..? వీటికి ఆన్సర్ వచ్చేసింది.. ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు పండగ లాంటి కబురు చెప్పారు మేకర్స్. దేవర షూటింగ్ కొన్ని రోజులుగా నాన్ స్టాప్‌గా జరుగుతుంది. ఆ మధ్య డిసెంబర్ టూ ఫిబ్రవరి మధ్య చాలా తక్కువ రోజులు మాత్రమే షూటింగ్ చేసారు. దానికి చాలా కారణాలున్నాయి. అయితే గత 15 రోజులుగా దేవర షూట్ సూపర్ ఫాస్టుగా జరుగుతుంది. ఎన్టీఆర్ కూడా దేవరపై ఫుల్ ఫోకస్ చేసారు.. తాజాగా వర్కింగ్ స్టిల్ కూడా బయటికి వచ్చింది.

షూటింగ్ ఆలస్యం వల్లే కూడా ఎప్రిల్ 5 నుంచి అక్టోబర్ 10కి వాయిదా పడింది. అయితే దీనికి ప్రధాన కారణం అనిరుధ్ అని ఆ మధ్య ప్రచారం జరిగింది. ఈయన ట్యూన్స్ ఇవ్వకపోవడం వల్లే.. షూటింగ్ జరగలేదనే దాంట్లో నిజం కూడా లేకపోలేదు.

# అడవిలో వరుస హత్యలు.. చంపుతుంది దెయ్యమేనా?

తీన్ కాడు అనే ప్రాంతంలోని అడవిలో వరుస హత్యలు జరుగుతుంటాయి. ఆ ప్రాంతంలో తిరిగే రాట్చి అనే దెయ్యమే ఈ హత్యలకు కారణమని అక్కడి ప్రజలు చెబుతుంటారు.

సీబీసీఐడీకి ప్రభుత్వం కేసు అప్పగిస్తుంది. ఈ హత్యలకు కారణాలు తెలుసుకునేందుకు ఆ ఊరికి కొత్త ఇన్‌స్పెక్టర్ రిషి వస్తాడు. ఊరుజనం మాటలు నమ్మని రిషి, సైంటిఫిక్‌గా ఇన్వెస్టిగేషన్ చేస్తుంటాడు. ఈ క్రమంలో రిషికి, అతని టీమ్‌కీ షాక్ అయ్యే విషయాలు తెలుస్తుంటాయి. ఈ హత్యలకు కారణం దెయ్యమే అయితే, పరిష్కారం పోలీసులు ఎలా కనుక్కున్నారు? అనే ప్రశ్నకు సమాధానంగా రూపొందుతోన్న హారర్ క్రైమ్ వెబ్‌సిరీస్ 'ఇన్‌స్పెక్టర్ రిషి'. నవీన్‌చంద్ర లీడ్‌రోల్ చేస్తున్నారు. సునైన, కన్నా రవి, శ్రీకృష్ణ దయాళ్, మాలినీ జీవరత్నం, కుమార్ వేల్ కీలకపాత్రధారులు. నందిని జేఎస్ దర్శకత్వంలో సుఖ్‌దేవ్ లహరి నిర్మిస్తున్న ఈ వెబ్‌సిరీస్ అమెజాన్ తమిళ్ ఒరిజినల్‌లో ఈ నెల 29న స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా నటి కాజల్ అగర్వాల్ చిత్ర



యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు.

తాను నటిస్తున్న 'సత్యభామ' సెట్‌లో ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్ చూసిన కాజల్ వెబ్‌సిరీస్ బృందాన్ని అభినందించి, తన సోషల్‌మీడియాలో ఈ ట్రైలర్‌ని షేర్ చేసింది.

# నీ కన్ను నీలి సముద్రం.. ఉప్పెనలా కృతిశెట్టి సోయగాలు

నీ కన్ను నీలి సముద్రం నా మనసేమో అందుట్లో పడవ ప్రయాణం.. నీ నవ్వు ముత్యాల హారం.. నన్ను తీరానికి లాగేటి దారం.. దారం.. ఉప్పెన సినిమాలో ఈ పాట తెలియని మూవీ లవర్స్ ఉండరనడంలో ఎలాంటి సందేహం లేదు. కృతిశెట్టి అందాలను పొగుడుతూ హీరో పాడుకునే ఈ పాట సినిమాకే మెయిన్ హైలైట్‌గా నిలిచింది. విడుదలైన అన్ని ప్లాట్‌ఫాంలో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబట్టింది. చాలా రోజుల తర్వాత తన మీద రాసిన ఈ సాంగ్‌ను మరోసారి గుర్తు చేస్తుంది కృతిశెట్టి. తాజాగా తెలుపు రంగు మిడ్డీలో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కుర్రకారు గుండెల్ని పిండేసేలా డిఫరెంట్ షేడ్స్‌లో హొయలు పోతున్న స్టిల్స్ సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తున్నాయి. కృతిశెట్టి చేతిలో ఐదు సినిమాలున్నాయి. తెలుగులో శర్వానంద్ హీరోగా నటిస్తోన్న మనమే చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తమిళంలో



మూడు సినిమాలుండగా.. రెండు చిత్రీకరణ దశలో ఉండగా, మరొకటి ఉన్నాయి. మలయాళంలో ఓ సినిమా చేస్తోంది.

# 2025 సంక్రాంతి బరిలో కాంతార 2.?

కాంతార 2 అనుకున్న దానికంటే ఎందుకు ఆలస్యమవుతుంది..? షూటింగ్ లేట్ అవుతుందా లేదంటే కథా పరంగా ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటున్నారా..? బడ్జెట్ అదుపు తప్పుతున్నా కూడా నిర్మాతలు అంత నిశ్చింతగా ఉండటానికి కారణమేంటి..?

ఏ లెక్కన సీక్వెల్ కోసం ఇంతగా ఖర్చు పెడుతున్నారు.? అసలు కాంతార 2 వచ్చేదెప్పుడు..? 2024లో కూడా రాదా..? జైలర్‌లో ఓ డైలాగ్ ఉంటుంది.. వర్త్ వర్మ వర్త్ అని..!

కాంతార 2 అనుకున్న దానికంటే ఎందుకు ఆలస్యమవుతుంది..? షూటింగ్ లేట్ అవుతుందా లేదంటే కథా పరంగా ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటున్నారా..? బడ్జెట్ అదుపు తప్పుతున్నా కూడా నిర్మాతలు అంత నిశ్చింతగా ఉండటానికి కారణమేంటి..?

ఏ లెక్కన సీక్వెల్ కోసం ఇంతగా ఖర్చు పెడుతున్నారు.? అసలు కాంతార 2 వచ్చేదెప్పుడు..? 2024లో కూడా రాదా..? జైలర్‌లో ఓ డైలాగ్ ఉంటుంది.. వర్త్ వర్మ వర్త్ అని..! ఓ విషయం కోసం ఎక్కువగా వేచి చూస్తున్నపుడు అది వర్త్ అనిపిస్తే.. ఎదురు చూపులన్నీ మరిచిపోతుంటారు.

కాంతార 2 విషయంలో ఇదే జరుగుతుందని నమ్మకంగా చెప్తున్నారు రిషబ్ శెట్టి. కాంతార సృష్టించిన సంచలనం మాటల్లో చెప్పలేం.. 18 కోట్లతో తెరకెక్కి 400 కోట్లు కొల్లగొట్టింది ఈ చిత్రం. కర్ణాటకలోని భూత కోల సంప్రదాయ నేపథ్యంలో వచ్చింది.

గతేడాదే 'కాంతార-2' ప్రకటించారు మేకర్స్. ఇప్పటి వరకు కేవలం ప్రీ ప్రొడక్షన్ వర్క్ మాత్రమే జరుగుతుంది. ఎప్రిల్ నుంచి షూటింగ్ మొదలు కానుంది.

గతేడాది వచ్చిన టీజర్‌లో రిషబ్ శెట్టి లుక్ చూసి ఫిదా అయిపోతున్నారు




ఫ్యాన్స్. అంతా అనుకుంటున్నట్లు ఇది సీక్వెల్ మాత్రం కాదు.. ప్రీక్వెల్. కాంతార కథకి చాలా చరిత్ర ఉందని.. అసలు కథ అంతా ఇప్పుడొస్తున్న భాగంలో చెప్తామంటున్నారు మేకర్స్. నిజానికి 2024 సమ్మర్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తే.. షూటింగే ఇప్పుడు మొదలవుతుంది.

ఎప్రిల్ నుంచి నాన్ స్టాప్ షూట్ చేసి.. 2025 సమ్మర్‌కు కాంతార ఏ లెజెండ్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. కన్నడతో పాటు తెలుగు, తమిళం, హిందీ, బెంగాలీ, ఇంగ్లీష్‌లోనూ కాంతారా 2 విడుదల కానుంది.

# కార్తీక దీపం సీరియల్‌లో కొత్త నటి..

## మోనిత స్థానంలో ఎవరీ అమ్మాయి ?

బుల్లితెరపై సెన్సేషన్ సృష్టించిన సీరియల్ కార్తీక దీపం. దాదాపు ఆరు సంవత్సరాలు నెంబర్ వన్ సీరియల్ గా టాప్ టీఆర్పీ రేటింగ్ తో దూసుకుపోయింది. ఇక ఇందులోని డాక్టర్ బాబు, వంటలక్క పాత్రలు ఫ్యామిలీ అడియన్స్ కు మరింత దగ్గరయ్యాయి.

ఇక ఇప్పుడు ఈ సీరియల్ కు సీక్వెల్ వస్తున్న సంగతి తెలిసిందే. కార్తీక దీపం ఇది నవ వసంతం పేరుతో సెకండ్ సీజన్ రాబోతుంది. నేటి నుంచి ఈ సీరియల్ రాత్రి 8 గంటలకు టెలికాస్ట్ కాబోతుంది.

బుల్లితెరపై సెన్సేషన్ సృష్టించిన సీరియల్ కార్తీక దీపం. దాదాపు ఆరు సంవత్సరాలు నెంబర్ వన్ సీరియల్ గా టాప్ టీఆర్పీ రేటింగ్ తో దూసుకుపోయింది. ఇక ఇందులోని డాక్టర్ బాబు, వంటలక్క పాత్రలు ఫ్యామిలీ అడియన్స్ కు మరింత దగ్గరయ్యాయి. ఇక ఇప్పుడు ఈ సీరియల్ కు సీక్వెల్ వస్తున్న సంగతి తెలిసిందే.


కార్తీక దీపం ఇది నవ వసంతం పేరుతో సెకండ్ సీజన్ రాబోతుంది.

నేటి నుంచి ఈ సీరియల్ రాత్రి 8 గంటలకు టెలికాస్ట్ కాబోతుంది.

ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ప్రోమోస్ చూస్తుంటే.. ఈసారి కార్తీక దీపం కథ కొత్తగా స్టార్ట్ కానున్నట్లు అర్థమవుతుంది. ఇందులోని పాత్రలను కూడా పరిచయం చేశారు మేకర్స్.

అయితే కార్తీక దీపం అంటే డాక్టర్ బాబు, వంటలక్క మాత్రమే కాదు.. మోనిత కూడా. గత సీజన్ లో మోనిత పాత్రలో శోభాశెట్టి నటించింది. ఈసారి నవ వసంతంలో మోనిత స్థానంలోకి కొత్త నటి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పేరు గాయత్రి సింహాద్రి. ఇంతకు ముందు యాంకర్ గా అలరించింది.

ఈ సీరియల్ ప్రోమోస్ చూస్తుంటే.. గాయత్రి సింహాద్రి డాక్టర్



బాబు ఇంట్లో ఉండే అమ్మాయి పాత్రలా కనిపిస్తుంది. మోనిత పాత్రలాగే ఈమె రోల్ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. డాక్టర్ బాబును ప్రేమించే అమ్మాయిగా గాయత్రీ కనిపించనుందని సీరియల్ లవర్స్ అంటున్నారు.

గాయత్రి ఇంతకు ముందు ముద్ద మందారం, త్రినయని వంటి సీరియల్లో నటించింది. అలాగే జోష్ షోలో యాంకర్ గా చేసింది. పలు టీవీ షోలలో సందడి చేసింది గాయత్రి. ఇక ఇప్పుడు కార్తీక దీపం నవ వసంతంలో ముఖ్య పాత్రలో ఛాన్స్ కొట్టేసింది. మరీ చూడాలి ఇందులో గాయత్రి ఏ రేంజ్ లో మెప్పిస్తుందో.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**